quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 218 | మంగళవారం, ఏప్రిల్ 30 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## మోడీని నమ్ముకుంటే

# మోసపోవడమే

**- గత గ్యారెంటీలకే దిక్కులేదు**

**- కొత్త గ్యారెంటీల్లో నమ్మకం లేదు**

**- కర్నాటక ప్రచారంలో సిఎం రేవంత్**



**బెంగళూరు,ఏప్రిల్29(క్విక్ టుడే) :** మోడీ ఇచ్చిన గ్యారెంటీలకు దిక్కులేదు..కొత్తగా ఆయన చెప్పే గ్యారెంటీలేమిటని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఐదు గ్యారంటీలను అమలు చేసిన ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వమన్నారు. తెలంగాణలోనూ ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేసుకున్నామని చెప్పుకొచ్చారు. పదేళ్లలో మోదీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. నల్లధనాన్ని తెచ్చి ప్రజల ఖాతాల్లో వేస్తామని మోదీ మోసం చేశారన్నారు. కర్ణాటకలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా గుర్మిట్కల్‌లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో కలిసి ఎన్నికల ప్రచారసభలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఇక్కడి నుంచి తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎంపీగా ఖర్గే కొనసాగారన్నారు. 1972లో మొదటిసారిగా ఎన్నుకున్న మల్లికార్జున ఖర్గే... ఏఐసీసీ అధ్యక్షుడుగా ఇప్పుడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. గుర్మిట్కల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ఆయన ఈ స్థాయికి చేరుకున్నారని తెలిపారు.

ఇక్కడి ప్రజలు ఇచ్చిన స్ఫూర్తితో కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతా 4లో...



## సిఎం రేవంత్‌కు ఢిల్లీ పోలీసులు

# సమన్లు

**మే1 విచారణకు రావాలని ఆదేశాలు**

**న్యూఢిల్లీ,ఏప్రిల్29(క్విక్ టుడే) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సోమవారం ఢిల్లీ పోలీసులు సమన్లు పంపారు. కేంద్ర మంత్రి అమిత్‌షాకు సంబంధించిన

మిగతా 4లో...

## ముగిసిన

# నామినేషన్ల ఘట్టం

**- 17 లోక్‌సభ స్థానాలకు 893 మంది నామినేషన్లు**




**హైదరాబాద్,ఏప్రిల్29(క్విక్ టుడే) :** తెలుగు రాష్ట్రాల్లో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కీలకమైన నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసింది. అభ్యర్థుల తుది జాబితాను రిటర్నింగ్ అధికారులు విడుదల చేయనున్నారు. ఏపి వ్యాప్తంగా 175 శాసనసభ నియోజకవర్గాల మొత్తం 4,210 నామినేషన్లు, 25 లోక్‌సభ నియోజక వర్గాలకు 731 నామినేషన్లు దాఖలయ్యాయి. తెలంగాణలో 17 ఎంపి స్థానాలకు 625 నామినేషన్లు వచ్చాయి. ఇరు రాష్ట్రాల్లో మే 13న పోలింగ్ జరగనుంది. జూన్ 4 ఫలితాలు వెల్లడించనున్నారు. సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణకు సోమవారంతో గడువు ముగిసింది. ఆయా నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ఎన్నికల రిటర్నింగ్

మిగతా 4లో...



## నేడు తెలంగాణ

# పదో తరగతి ఫలితాలు

**- విడుదలకు విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి**


వివరాలు 4లో

## ఆరో విడత సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

**- 57 లోక్ సభ స్థానాలకు మే 25న పోలింగ్**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 29(క్విక్ టుడే) :** ఆరో విడత సార్వత్రిక ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆరోవిడత లోక్ సభ ఎన్నికలు జరిగే నియోజక వర్గాల్లో నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతుంది. ఈ విడతలో బిహార్, హర్యానా, జారండ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఢిల్లీ రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. 6 రాష్ట్రాలు, 1 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 57 లోక్ సభ స్థానాలకు మే 25న పోలింగ్

మిగతా 4లో...




**- మండిపోతున్న ఎండలు**

**- ఓ వైపు ఉక్కపోత.. తీవ్ర వడగాలులు**

**- వడదెబ్బకు ఇద్దరు మృతి**

**- అవసరమైతేతప్పా బయటకు రావద్దని హెచ్చరిక**



**హైదరాబాద్,ఏప్రిల్29(క్విక్ టుడే) :**ఎండలు మండిపోతున్నాయి. ఓ వైపు ఉక్కపోత, మరోవైపు తీవ్ర వడగాలులు ప్రజలకు ఊపిరాడకుండా చేస్తున్నాయి. ఎర్రటి ఎండలో బయటికెళ్తే.. దాదాపు మృత్యువును దగ్గరగా చూసినంత పనవుతుంది. కళ్లు బైర్లు కమ్మి.. దిమ్మ తిరిగిపోతుంది. తాజాగా తెలంగాణలో వడదెబ్బకు ఇద్దరు

మిగతా 4లో...

## మోడీ బహిరంగంగా

# పోరాడుతాడు

**- వెనక నుంచి దాడి చేయడంపై నమ్మకం లేదు**

**- బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్స్‌పై మోడీ కీలక వ్యాఖ్యలు**



**బాగల్‌కోట్,ఏప్రిల్ 29(క్విక్ టుడే) :** కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని నరేంద్రమోడీ పాకిస్తాన్‌పై బాలాకోట్ వైమానిక దాడుల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం బాగల్ కోట్‌లో జరిగిన ర్యాలీలో మాట్లాడిన ఆయన.. "వైమానిక దాడుల గురించి పాక్ అధికారులకు తెలియజేసిన తర్వాతే మీడియాకు ఫోన్ చేసి సమాచారాన్ని అందించాలని బలగాలను కోరాను, అయితే, వారు తన ఫోన్ లిఫ్ట్ చేయలేదు. నేను బలగాలను వెచి ఉండాలని కోరాను, వారు ఫోన్ తీసుకున్న తర్వాత విషయాన్ని తెలియజేశాను. మోడీ వెనుక నుంచి దాడి చేయడాన్ని నమ్మడు. బహిరంగంగా పోరాడుతాడు" అని అన్నారు.ఎన్నికల్లో ఓడిపోతామనే ఆలోచనలో ఉన్న వ్యక్తులు టెక్నాలజీని ఉపయోగించి నకిలీ వీడియోలను తయారు చేస్తున్నారని ప్రధాని అన్నారు. "వారు ఏఐ టెక్నాలజీని దుర్వినియోగం చేస్తున్నారు, సోషల్ మీడియాలో నా వాయిస్‌తో తప్పుడు విషయాలను చెబుతున్నారు. ఇది పెద్ద ముప్పును సృష్టిస్తోంది" అని చెప్పారు. ఇలాంటి వీడియోలు వస్తే పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు తెలియజేయాలని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మీ ఓటు మోడీని బలపరుస్తుందని, ఆపై దేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని, దేశాన్ని తయారీ రంగానికి కేంద్రంగా, నైపుణ్య కేంద్రంగా

మిగతా 4లో...

## తెలంగాణలో మెజార్టీ సీట్లు

# బిజెపివే

**బిజెపి నేత తమిళి సై సౌందర్యరాజన్**

**హైదరాబాద్,(క్విక్ టుడే) :** తెలంగాణలో బీజేపీ మెజారిటీ సీట్లు గెలుస్తుందని మాజీ గవర్నర్ తమిళి సై ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం హైదరాబాద్ వచ్చి న తమిళి సై పార్టీ ఆఫీసులో బీజేపీ కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో ప్రచారం చేస్తానని చెప్పారు. అధిష్టానం ఎక్కడి నుంచి ప్రచారం చేయమంటే.. అక్కడి నుంచి చేస్తానని చెప్పారు.

మిగతా 4లో...



# ఎన్నికలు వచ్చినప్పుడల్లా బెదిరింపులు

**- ఇడి, సిబిఐ, ఐటి సంస్థలతో దాడులు - ఢిల్లీ పోలీసుల నోటీసులపై రేవంత్ స్పందన**

**హైదరాబాద్,(క్విక్ టుడే) :** ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేయడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ అయ్యాయి. అయితే నోటీసులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. 'బీజేపీపై పోరాటం చేసే వారికి అమిత్ షా నోటీసులు ఇస్తున్నారు. సోషల్ మీడియాలో బీజేపీని ప్రశ్నించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రినైనా నాకు, గాంధీ భవన్ నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇస్తున్నారు' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపిస్తున్నారని చెప్పారు. కాగా.. ఈ కేసులో మే 1న హాజరుకావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తున్నారని అమిత్ షా పేరుతో ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ పార్టీ వైరల్ చేసింది. ఫేక్ వీడియోపై కేంద్ర హోం శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు ఢిల్లీ పోలీసులు హైదరాబాద్ వచ్చారు.. కేంద్ర హోంశాఖకు బీజేపీ కంప్లయింట్ చేయటంతో.. విచారణ కోసం ఆఘమేఘాలపై హైదరాబాద్ వచ్చారు బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా.. తెలంగాణలోని

మిగతా 4లో...

## బ్యాలెన్స్ కోల్పోయిన హెలికాప్టర్

## అమిత్‌షాకు తప్పిన పెను ప్రమాదం

**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** బీహార్ బెగుసరాయ్‌లో హెూంమంత్రి అమిత్ షా హెలికాప్టర్ బ్యాలెన్స్ కోల్పోవడంతో సోమవారం పెను ప్రమాదం తప్పింది. లోక్ సభ ఎన్నికల్లో భాగంగా అమిత్ షా బెగుసరాయ్‌లో బహిరంగ సభలో ప్రసంగించారు. ర్యాలీని ఉద్దేశించి అమిత్ షా కాశ్మీర్

మిగతా 4లో...

# ఉమ్మడి నల్లగొండ బీఆర్ఎస్ కు బిగ్ షాక్

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన గుత్తా అమిత్ రెడ్డి, గుత్తా జితేందర్ రెడ్డి







**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 29.( క్విక్ టుడే ) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో గుత్తా అమిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గుత్తా అమిత్ తో పాటు మదర్ డైరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గుత్తా అమిత్ రెడ్డి, జితేందర్ రెడ్డిలను కాంగ్రెస్ కండువా కప్పి సీఎం రేవంత్ రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సీఎంతోపాటు కాంగ్రెస్ ఇంచార్జి దీపాదాస్ మున్షీ, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరీ, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**గుత్తా అమిత్ రెడ్డి అనుచరులు, కార్యకర్తలు సంబరాలు**

గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి,కాంగ్రెస్ కండువా కప్పుకున్న సందర్భముగా గుత్తా అభిమానులు, కార్యకర్తలు నల్గొండ క్యాంపు కార్యాలయం దగ్గర అధిక సంఖ్యలో పాల్గొని బాణాసంచా కాల్చి, స్వీట్స్ తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు అయితగాని స్వామి గౌడ్,యామ దయాకర్, నాగులవంచ వెంకటేశ్వర్ రావ్, శ్రీరామ దాసు హరి కృష్ణ, కంచరకుంట్ల గోపాల్ రెడ్డి,చిల్కరాజు శ్రీనివాస్ మైనారిటీ లీడర్ హన్ను, దుబ్బ అశోక్ సుందర్,ఏరోళ్ల సంజీవ,పసల శౌరయ్య, చెనగాని యాదగిరి, నాంపల్లి శ్రీనివాస్,బొంత శ్రీనివాస్, రెగట్టే సైదులు,ఓరుగంటి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నల్లకోటు వెనక ఉన్న కష్టాలు తెలుసు నాకు

### బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 29. (క్విక్ టుడే ) :** నల్లకోటు వెనక ఉన్న కష్టాలు నాకు తెలుసని నల్లగొండ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి గారితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంచర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఎంపీగా గెలిస్తే నా తొలి ఎంపీ ల్యాండ్స్ నుంచి నిధులు న్యాయవాదుల అభివృద్ధికే కేటాయిస్తానని అన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయడంలో అడ్వకేట్ల పాత్ర చాలా కీలకమైనదనీ, అటువంటివారు నాకు మద్దతుగా నిలవడం చాలా సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిరిగిరి వెంకటరెడ్డి, జనరల్ సెక్రెటరీ గిరి లింగయ్య గౌడ్, సీనియర్ న్యాయవాదులు మునగాల నారాయణ, నేతి రఘుపతి, లొడంగి గోవర్ధన్, కె.జవహర్ లాల్, జి.జవహర్ లాల్, జి.వెంకటేశ్వర్లు, మామిడి బాలయ్య, మామిడి ప్రమీల, తిమ్మ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాపనపల్లిలో ప్రచారం నిర్వహించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్





**చెన్నూర్, ఏప్రిల్ 29. క్విక్ టుడే న్యూస్ :** కోటపల్లి మండలం లోని రాపనపల్లి గ్రామం లో ఇంటింటా ప్రచారం చేస్తూ నరేంద్ర మోడీ గారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్న గారికి ఎంపీ గా గెలిపించి నరేంద్ర మోడీ గారికి కానుకగా పంపించాలని కోరడం జరిగింది అదేవిధంగా రాపనపల్లి గ్రామం లో 4వార్డ్ సభ్యులు నాసాని మల్లయ్య,8వార్డ్ సభ్యులు రేణుకుంట్ల సంతోష్, బుర్తి సుభాష్, కమ్మల సంతోష్, ఆరే మహేష్ సుంకరి సంతోష్ బుర్తి సందీప్, సుంకరి అజయ్, సుంకరి రాజన్న శంకరి, కడాలా రాజన్న గారు ఈ రోజు దుర్గం అశోకన్నా గారు బీజేపీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో కోటపల్లి మండల బీజేపీ ఇంచార్జి కాశెట్టి నాగేశ్వర్ రావు, బీజేపీ కోటపల్లి మండలం అధ్యక్షులు మంత్రి రామయ్య గారు, మరియు చెన్నూర్ కౌన్సిలర్లు జాడి తిరుపతి, శ్రీనివాస్,వెంకట నర్సయ్య మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల సమ్మయ్య, మరియు బీజేపీ కోటపల్లి మండలం జనరల్ సెక్రటరీ పెద్దింటి లక్ష్మణ్, కొండగొర్ల రాజేందర్, సోషల్ మీడియా కో కన్వీనర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాలకు ఇక 3 నెలల బ్రేక్!



**హైదరాబాద్ :** మూఢాలు, ఆషాఢం కారణంగా వచ్చే మూడు మాసాలు ముహూర్తాలు లేవంటున్న వేద పండితులుఅప్పటివరకు పెళ్లిళ్లు సహా ఇతర శుభకార్యాలు నిర్వహించడం కుదరదని వెల్లడి.....చిరువ్యాపారుల ఉపాధికి గండి, తగ్గనున్న పెళ్లిళ్ల షాపింగ్స్ సేల్స్సాధారణంగా ఎండాకాలంలో శుభకార్యాలు ఎక్కువగా జరుగుతుంటాయి. కానీ ఈసారి మాత్రం పెళ్లిళ్లు సహా ఇతర శుభ కార్యక్రమాలకు అనూహ్యంగా బ్రేక్ పడనుంది. వచ్చే మూడు నెలలపాటు శుభ ముహూర్తాలు ఏమీ లేకపోవడమే అందుకు కారణమని వేద పండితులు అంటున్నారు.ఈ నెల 29 నుంచి మూడు నెలలపాటు వైశాఖ, జ్యేష్ట, ఆషాఢ మాసాల్లో గురు, శుక్ర మౌఢ్యమి వల్ల సుముహూర్తాలు ఉండవని వివరిస్తున్నారు. దీనివల్ల వివాహాలతోపాటు నూతన గృహ ప్రవేశా లు, దేవతా విగ్రహ ప్రతిష్టాపనలు, శంకుస్థాపనల లాంటి శుభకార్యాలను జరపడం సాధ్యం కాదని తెలియజేస్తున్నారు.సూర్య కాంతి గురు గ్రహంపై పడినప్పుడు గురు మౌఢ్యమి, శుక్ర గ్రహంపై పడితే శుక్ర మౌఢ్యమి సంక్రమిస్తుందని వేద పండితులు అంటున్నారు. ఫలితంగా ఆయా గ్రహాల గమనం తెలియక శుభ ముహూర్తాలు పెట్టడం కుదరదని పేర్కొంటున్నారు.


వేద పండితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 28 చైత్ర బహుళ చవితి ఆదివారం నుంచి జులై 8 ఆషాఢ శుద్ధ తదియ సోమవారం వరకు శుక్ర పౌఢ్యమి ఉంది. అలాగే గురు పౌఢ్యమి మే 7 చైత్ర బహుళ చతుర్దశి మంగళవారం నుంచి జూన్ 7 జ్యేష్ఠ శుక్ల పాఢ్యమి గురువారం వరకు కొనసాగనుంది.గురు, శుక్ర మూఢాల్లో నూతన శుభకార్యక్రమాలు చేయడం మంచిది కాదని పండితులు సూచిస్తున్నారు. ఇక జులై 6 నుంచి ఆగస్టు 4 వరకు ఆషాఢ మాసం ఉండటంతో ఎలాగూ పెళ్లిళ్లు సహా ఇతర శుభకార్యాలు నిర్వహించడం సాధ్యంకాదని స్పష్టం చేశారు. మూఢాలు, ఆషాడ మాసం వల్ల శుభకార్యాలకు బ్రేక్ పడటం పూలు, పండ్లు లాంటివి అమ్ముతూ జీవనం సాగించే చిరువ్యాపారుల ఉపాధిపై ప్రభావం చూపనుంది. వారి వ్యాపారం మందగించనుంది. అలాగే బాజాభజంత్రీలు, డప్పు వాయిద్యాలు, డీజేలు, బారాత్ లు నిర్వహించే కళాకారుల ఉపాధికి మూడు నెలలపాటు గండిపడనుంది. నూతన వస్త్రాలు, బంగారు ఆభరణాల కొనుగోళ్లు మందగించనున్నాయి. ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులకు ఆశించిన గిరాకీ లేక ఉసూరుమనే పరిస్థితి నెలకొంది.

## మధిరకు మాజీ కేంద్ర మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి రాక



**మధిర :** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆహ్వానం మేధ్యాహ్నం రెండు గంటలకు మధిర శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు ముఖ్య కార్యకర్తల సమావేశం జరగనుంది. జరగబోయే లోక్సభ ఎన్నికల సన్నాహక సభలో భాగంగా. కేంద్ర మాజీ మంత్రివర్యులు. ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు. శ్రీమతి రేణుక చౌదరి గారు, ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. ఈ సమావేశానికి గ్రామ బ్లాక్ స్థాయి నుండి మండల ప్రెసిడెంట్లు .ఎంపీటీసీలు. జడ్పీటీసీలు . హాజరవుతున్నారు కావున ఈ సమావేశానికి హాజరై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి .రామ సహాయం రఘురామరెడ్డి. గారి విజయంలో భాగస్వామ్యం కావాలని కోరుకుంటున్నాం.

PLOTS FOR SALE



JANAGAON TOWN

SRI SAI RAM VENTURE

జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్

చదరపు గజం రూ.4500 -6500

99592 02369

PVR CONSTRUCTIONS

HOUSE FOR SALE



INDEPENDENT HOUSE

EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS

NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD

9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE

JANAGAON TOWN

HANUMAKONDA ROAD

78930 45646
96769 74480

జన్మదిన, వివాహ పదవీ విరమణ శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం రియల్ ఎస్టేట్ బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి

88864 60073
81259 72476

# రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**ఇంటింటి ప్రచారం నిర్వహించిన పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**





**పీర్జాదిగూడ, క్విక్ టుడే న్యూస్ :** మల్కాజ్గిరి పార్లమెంట్ బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వడివిజన్ అధ్యక్షులు యాసారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో లక్ష్మి నగర్, గాంధీ నగర్ నందు నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, అధ్యక్షులు బండారి రవీందర్ పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటి తో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం డివిజన్ అధ్యక్షులు యాసారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రటరీ రాజేష్ ఖన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, కమిటీ సభ్యులు మహేష్, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# కృషి పట్టుదల ఉంటే ఎంచుకున్న రంగంలో విజయం సాధిస్తాం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 29.( క్విక్ టుడే ) :** హైదరాబాద్ పట్టణంలోని రవీంద్ర భారతిలో జరిగిన "వంశీ –తిరుమల బ్యాంక్ ఉగాది కామధేను పురస్కారాల" ప్రదానోత్సవం కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభావంతులు అయిన వారికి అవార్డులను ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ" ఎంతో విశిష్టత కలిగిన ప్రముఖులకు అవార్డులను ప్రదానోత్సవం చేయడం సంతోషంగా ఉందన్నారు. కృషి పట్టుదల ఉంటే ఎంచుకున్న రంగంలో తప్పకుండా విజయం సాధిస్తామని ఆయన తెలిపారు.

# ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చు జాగ్రత్తగా పరిశీలించాలి

**ఎన్నికల పరిశీలకులు కల్యాణ కుమార్ దాస్**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 29. (క్విక్ టుడే ) :** పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో భాగంగా అభ్యర్థులు చేసే ఖర్చు లను జాగ్రత్తగా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా జిల్లాకు నియమించబడిన వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ అన్నారు. సోమవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఎదురుగా ఉన్న రోడ్లు, భవనాల అతిథి గృహంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.నల్గొండ పార్లమెంటు స్థానంలో ఎన్నికల ఖర్చు, వ్యయానికి సంబంధించిన విషయాలపై సమీక్షించారు.ఇప్పటివరకు ఆయా పార్టీలు ఖర్చు చేసిన విషయాలు,ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న ప్రకటనల ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థుల ఖర్చుల విషయంలో ఏరోజు కారోజు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నామినేషన్ కు ముందు అభ్యర్థులు, పార్టీలు చేసిన ఖర్చు వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత ఖాతాలో పొందుపరిచామని, నామినేషన్ తర్వాత అభ్యర్థి ఖాతాలో ఆ ఖర్చు వివరాలు నమోదు చేయడం జరుగుతుందని నోడల్ అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ఎక్స్పెండిచర్ నోడల్ ఆఫీసర్ కిరణ్ కుమార్, జిల్లా ఆడిట్ ఆఫీసర్ జి. శ్రీనివాస్, ఎక్సైజ్ నోడల్ ఆఫీసర్ సతీష్, మీడియా నోడల్ అధికారి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సూక్ష్మ పరిశీలకులకు మే 3 న శిక్షణ కార్యక్రమం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 29.(క్విక్ టుడే) :** లోక సభ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ,సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి సమక్షంలో లోక సభ ఎన్నికల సూక్ష్మ పరిశీలకుల రాండమైజేషన్ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన గదిలో నిర్వహించడం జరిగింది. సూక్ష్మ పరిశీలకుల రెండవ విడత నిర్వహించిన రాండమైజేషన్ కార్యక్రమంలో మొత్తం 329 మంది కి 20 శాతం రిజర్వ్ తో కలుపుకొని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా విధులను కేటాయిస్తూ చేయటం జరిగింది. రెండో విడత రాండమైజేషన్ నిర్వహించిన సూక్ష్మ పరిశీలకు మే 3 వ తేదీన ఉదయాదిత్య భవన్లో మధ్యాహ్నం 3 గంటలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. ఈ రాండమైజేషన్ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ తో పాటు ,జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రెవెన్యూ అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి రావు ,జిల్లా విద్యాశాఖ అధికారి ట్రైనింగ్ నోడల్ అధికారి బిక్షపతి, డి ఆర్ డి ఓ, మ్యాన్ పవర్ నోడల్ అధికారి నాగిరెడ్డి, ఎల్ డి ఎం శ్రామిక్ తదితరులు హాజరయ్యారు.

# ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు సహకరించాలి

**జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్, మాణిక్యరావు, సూర్య వంశీ**




**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 29.(క్విక్ టుడే ) :** నల్లగొండ పార్లమెంటు ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుతవతావరణంలో నిర్వహించేందుకు లోక సభ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులందరూ సహకరించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు,సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి కోరారు.సోమవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థులతో ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి చాంబర్లో సమావేశమయ్యారు.నల్గొండ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి బాగా అమలు చేస్తున్నారని, లోక సభ ఎన్నికలలో పోటీల్లో ఉన్న అభ్యర్థులు సైతం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని, నియమ నిబంధనలను తు. చ తప్పక పాటిస్తూ ఎన్నికల సంఘానికి సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎవరైనా ఉల్లంఘించినట్లు తమ దృష్టికి తీసుకువస్తే తగు చర్య తీసుకుంటామని తెలిపారు .జిల్లాలో లోక సభ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ఎక్కువ మంది ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేసేలా సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన మాట్లాడుతూ లోక సభ ఎన్నికలలో భాగంగా నల్గొండ పార్లమెంట్ స్థానానికి మొత్తం 31 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, సోమవారం 9 మంది అభ్యర్థులు వారి నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, 22 మంది పోటీలో ఉండగా, వారికి గుర్తులు సైతం కేటాయించినట్లు తెలిపారు. అభ్యర్థులు నామినేషన్ వేసిన రోజు నుండి వారి ఎన్నికల ఖర్చులను నమోదు చేయడం జరుగుతుందని ,అభ్యర్థులు పూర్తిగా ఖర్చులకు సంబంధించిన అంశాలను అవగాహన కలిగి ఉండాలని కోరారు. అదేవిధంగా అభ్యర్థుల ఎన్నికల ఏజెంట్లను సైతం నియమించడం జరుగుతుందని వారందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం డిప్యూటీఆర్ఓ ,స్పెషల్ కలెక్టర్ నటరాజ్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# కవులు, రచయితలపై ఆర్ఎస్ ఎస్, ఏబీవీపీ దాడి హేయమైన చర్య



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 29. (క్విక్ టుడే) :** సెక్యూలర్ రైటర్స్ ఫోరం సముహా రాష్ట్ర సదస్సు కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నారు. ఈ సదస్సులో ఈ అనేక అంశాలపై చర్చలు జరుగుతున్న సందర్భంలో హాల్ లోపలికి ఎబివిపికి చెందిన వారు వెళ్ళి బ్యానర్ చింపి, సభను అడ్డుకోని డా: పసునూరి రవీందర్, ప్రొఫెసర్ కాత్యాయని, నరేష్ కుమార్ షూఫీ, మెర్సి మార్గరెట్, భూపతి వెంకటేశ్వర్లు తదితరులు పై దాడి చేశారు. ఈ దాడిని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. సోమవారం మిర్యాలగూడ ఎస్ వి ఫంక్షన్ హాల్లో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ.. దాడి చేయడమే కాదు అక్కడ ఉన్న మహిళలపై అనుచితంగా వ్యవరించారు. తెలంగాణ రాష్ట్రంలో యూనివర్శిటీలో విద్యార్ధి సంఘం పేరుతో ఆ ర్ యస్ యస్,ఎబివిపి ఆరాచాకాలు చేస్తోంది. రాష్ట్రంలో ప్రశాంతంగా యూనివర్శిటీలలో అకడమిక్ వాతావరణం, భావప్రకటనను హరించే చర్యలకు పాల్పడుతున్నారు. మొన్న సంగారెడ్డి, కరీంనగర్ జిల్లాలో ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి, నిన్న హెచ్.సి.యు.లో గంజాయి, మద్యం మత్తులో విద్యార్ధులపై దాడి నేడు వరంగల్ లో కవులు ,రచయితలపై దాడి చేయడం హేయమైన చర్య. బిజెపి, ఆరెస్సెస్ తోకైన ఎబివిపి రచయితలు, కవుల మీద భౌతిక దాడులు చేయడాన్ని ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఖండించాలని కేవీపీయస్ కోరుతుంది. ఈ విలేకరుల సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను,రేమిడాల పరుషరాములు, రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె నరసింహ, ధైద శ్రీను, బొల్లు రవీందర్, పాపారావు, దేవయ్య ,వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

**అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే**

# కఠిన చర్యలు తప్పవు



**నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 29. (క్విక్ టుడే) :** జిల్లా అధికారుల పేర్లు చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ చందన దీప్తి ఒక ప్రకటనలో హెచ్చరించారు. జిల్లాలో కొంతమంది వ్యక్తులు జిల్లా ఎస్పి చందనా దీప్తి, ఇతర ఉన్నత అధికారులు పేర్లు చెప్పుతూ ఆధిక వడ్డీ ఆశ చూపి పెద్ద మొత్తంలో ప్రజల నుండి డబ్బులు సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని, తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాగే ఫేస్ బుక్,ఇన్స్టగ్రామ్ లాంటి వాటిలో ఫేక్ ఐ.డిల క్రియేట్ చేసి ఉన్నత అదికారుల పేర్లు చెప్పుతూ డ్యూటి ట్రాన్స్ఫర్ మీద వేరే వద్దకు వెళ్తున్నామ్ ఇంట్లో ఫర్నిచర్ సామన్లు తక్కువ దరకు ఇస్తాము అంటూ మోసాలకు పాల్పడుతున్నారు. అలాంటి వాటికి స్పందిచకూడదని అన్నారు. ఇంకా జిల్లాలో కొన్ని స్వచ్ఛంద సంస్థలుకు చెందిన వారు, కుల సంఘాలు,ఇతర ఆర్గనైజేషన్ పేర్లు చెప్పుతూ తమ స్వలాబాలకు, వ్యక్తి గత అవసరాలకు వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారిని ఆసరాగా చేసుకొని వారి నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిసిందని, ఈలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న మధ్య వర్తులను నమ్మి మోసపోవద్దనీ, ఏదైనా సమస్య ఉంటే నేరుగా సంబంధిత అధికారుల వద్దకు రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడే వారు ఎంతటి వారైనా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఇకనుంచి అలాంటి చర్యలకు పాల్పడి ఇబ్బందులకు గురి కావద్దని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభంజనం.. పాల్వంచలో కాంగ్రెస్ భారీ ర్యాలీ



**పాల్వంచ:** పెద్ద ఎత్తున పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు, మహిళలుఖమ్మం లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి రఘురామి రెడ్డి గెలుపు కోరుతో.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కప్రజలకు, ఆడ బిడ్డలకు, అభివాదం చేస్తూ ముందుకు కదులుతున్న ఉప ముఖ్యమంత్రిఉప ముఖ్యమంత్రితో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురామి రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఇతర ముఖ్యనాయకులు

# నల్లగొండ ఎన్నికల బరిలో 22 మంది అభ్యర్థులు

**- లోకసభ స్థానం నుండి నామినేషన్లను ఉపసంహరించుకున్న 9 మంది**

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన వెల్లడి**




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29. (క్విక్ టుడే ) :**

నల్లగొండ లోకసభ స్థానానికి 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి చాంబర్లో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాణిక్ రావు సూర్యవంశీ తో కలిసి ఏర్పాటుచేసిన మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ నల్గొండ లోక సభ స్థానానికి మొత్తం 31 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, ఉపసంహరణ గడువైన సోమవారం 9 మంది అభ్యర్థులు వారి నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, దీంతో 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులందరికీ ఎన్నికల నిబంధనల ప్రకారం గుర్తులు సైతం కేటాయించినట్లు తెలిపారు.నల్గొండ లోకసభ నియోజకవర్గం పరిధిలో మొత్తం 17 లక్షల 25,465 మంది ఓటర్లు ఉండగా, అందులో ఎనిమిది లక్షల 80,453 మంది మహిళా ఓటర్లు ,ఎనిమిది లక్షల44,843 మంది పురుష ఓటర్లు ఉన్నారని ,7739 మంది సర్వీస్ ఓటర్లు, 18 నుండి 19 సంవత్సరాల మధ్య వయసు ఉన్న, మొదటిసారి ఓటు హక్కు వచ్చినవారు 61143 మంది, 85 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు 9592 మంది, దివ్యంగ ఓటర్లు 33,890 మంది నమోదయ్యారని ఆమె వెల్లడించారు. ఓటర్లలో ప్రత్యేకించి నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకున్న వారిని చేతన్యం చేసేందుకుగాను జిల్లా వ్యాప్తంగా 5 కే రన్లు, 2 కే రన్లతో పాటు, ఈవీఎం ల పై ఓటరు అవగాహన కై కటౌట్లు ,హోర్డింగ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటిసారి ఓటు హక్కు పొందిన వారందరూ స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 85 సంవత్సరాలు పైబడిన వారికి, అలాగే దివ్యంగ ఓటర్లకు మే 3 వ తేదీ నుండి హోమ్ వోటింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని, ఇందుకుగాను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఒక్కో బృందానికి సూక్ష్మ పరిశీలకులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు . జిల్లాలోని ఓటర్లందరూ పెద్ద ఎత్తున మే 13 వ తేదీ నిర్వహించే లోకసభ ఎన్నికల పోలింగ్ లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. నల్గొండ పార్లమెంటుకు నిర్వహించే ఎన్నికలను పరిశీలించేందుకుగాను కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశిని సాధారణ పరిశీలకులుగా నియమించిందని, అన్ని పార్టీల అభ్యర్థులు అలాగే జిల్లా ప్రజలు ఎన్నికలకు సంబంధించి ఏవైనా ప్రత్యేకించి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి వీరి అధికారిక ఫోన్ నెంబర్ 7337046757 కు ఫోన్ చేసి తెలియజేయవచ్చుని తెలిపారు. జిల్లా ఎస్పీ చందన దీప్తి మాట్లాడుతూ లోక సభ ఎన్నికల ప్రవర్తనా నియమాలు అమలలో భాగంగా ఇదివరకే నగదు, మద్యం ,ఇతర విలువైన ఆభరణాలు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలకు కేవలం రెండు వారాలు మాత్రమే మిగిలి ఉన్నందున మరింత జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. 50 వేలకు మించి నగదు వెల్లెవారు సరైన విధంగా ఆధారాలతో సహా వెళ్లినట్లయితే ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడం జరుగుతుందని, అక్రమంగా తీసుకువెళ్లే నగదు బంగారు మద్యం తదితర వాటిని విడుదల చేసే విషయంలో తక్షణమే స్పందిస్తున్నట్లు ఆమె వెల్లడించారు . ఈ మీడియా ప్రతినిధుల సమావేశానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ లోకసభ ఎన్నికల డిప్యూటీ రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ తదితరులు హాజరయ్యారు.

# ల్యాండ్ టైటిల్ యాక్ట్‌తో భూములు హాంఫట్

**- మపన భూములు లాక్కునే దుష్టపన్నాగం - ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కన్నా ఏపి స్కామ్ పెద్దది - ఐదేళ్లుగా బటన్ నొక్కే నాటకాలతో ప్రజలకు బురిడీ**

**- ఐదేళ్ల జగన్ పాలనలో ఏపి సర్వనాశనం - డోన్ సభలో టిడిపి అధినేత చంద్రబాబు నిప్పులు**

**నంద్యాల,ఏప్రిల్29:** ల్యాండ్ టైటిల్ యాక్ట్‌తో జగన్ ప్రభుత్వం భూములు దోచుకునేందుకు కుట్ర పన్నిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. మన భూములు మనకు దక్కకుండా సీఎం జగన్ చేస్తారని విరుచుకుపడ్డారు. ప్రజల ఆస్తులు దోచుకునేందుకు కుట్ర పన్నారని విమర్శించారు. నంద్యాల జిల్లాలోని డోన్‌లో 'ప్రజాగళం' భారీ బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. జే బ్రాండ్స్ రద్దు చేసే బాధ్యత తనదని.. మద్యం ధరలను తగ్గిస్తామని మాటిచ్చారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కంటే.. ఏపీ లిక్కర్ స్కాం పెద్దదని ఆరోపించారు. డోన్ గంజాయి మయంమైందన్నారు. జగన్ బటన్ నొక్కుతానని ఐదేళ్లు నాటాకాలాడారని.. ఆయన బటన్ నొక్కితే కంటిపై పడిందని సెటైర్లు గుప్పించారు. లేని గులకరాయి నాటకం రక్తి కట్టిందన్నారు. ఐదేళ్లలో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏపీ సర్వనాశనమైందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. రైతు కూలీలు దీనావస్థలో ఉన్నారని చెప్పుకొచ్చారు. హార్టికల్చర్‌ను నిర్వీర్యం చేశారని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే మసీదులు కూల్చి వేస్తామని అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మసీదులు నిర్మించిన పార్టీ టీడీపీ, ముస్లింలకు సంక్షేమ పథకాలు ఇచ్చామని గుర్తుచేశారు. టీడీపీ హయాంలో ముస్లింలకు ఎపుడూ అన్యాయం జరగదన్నారు.రాష్ట్రంలో దొంగలు పడ్డారని.. మే 13న వారిని పట్టుకోవడానికి సిద్ధమా అని అడిగారు. పిట్ట కథలు, కట్టుకథల మంత్రికి కాలం చెల్లిందని విమర్శించారు. ఆయనకు రాజకీయ సన్యాసం తప్పదని హెచ్చరించారు. హరికథలు చెప్పే మంత్రి వల్ల ఏమైనా బాగుపడ్డారా అని ప్రశ్నించారు. ఆర్థిక మంత్రి అంటే అప్పుల మంత్రి అని అర్థమని ఎద్దేవా చేశారు. బుగ్గన రాష్ట్రం అప్పు కడతారా అని నిలదీశారు. మే 13 తర్వాత బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి డోన్‌లో ఉంటాడో పారిపోతాడో తెలియదన్నారు. ఈ ఎన్నికలు విధ్వంసకర పాలనకు అభివృద్ధికి సవాల్ అని చెప్పుకొచ్చారు. ధర్మానికి , ఆ ధర్మానికి మధ్య ఈ ఎన్నికల పోరాటమన్నారు. ఇక్కడ ఆర్థిక మంత్రి బుగ్గనకు అక్కడ జగన్ కు ఒళ్లంతా అహంకారమెక్కిందని ఫైర్ అయ్యారు. వీరికి కొవ్వు తగ్గించాలని మందలించారు. అహంకారంతో జగన్ విధ్వంసం చేసి వ్యవస్థలన్నింటినీ నాశనం చేశారని మండిపడ్డారు. మీ జీవితాలను చీకటి మయం చేసిన దొంగలను వదిలిపెడతారా అని నిలదీశారు.వైసీపీ శాశ్వతంగా అధికారంలో ఉండిపోతుందని అనుకున్నారని... కానీ ఐదేళ్ల తర్వాత మీ దగ్గరికి రావాలని మరిచి పోయారన్నారు. సైకో ముఖ్యమంత్రి పరదాలు కట్టుకొని తిరుతాడని.. ఎన్నికల ముందు ఇప్పుడు మీ ముందుకు



వచ్చాడన్నారు.ప్రజలకు ఏమి చేశాడో మీడియా ముఖ్యంగా సైకో ముఖ్యమంత్రి ఏనాడైనా చెప్పాడా అని ప్రశ్నించారు. డోన్‌లో జన ప్రభంజనాన్ని చూస్తే వైసీపీకి కాలం చెల్లిందని హెచ్చరించారు. పరిపాలన అంటే అప్పులు చేయడం, అరికట్టలు చేయడం కాదని బుగ్గన నేర్చుకోవాలని హితవు పలికారు. ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయాలని అన్నారు. జగన్ రంగుల పిచ్చోడని.. రూ. 3000 కోట్లు రంగులకు ఖర్చు పెట్టారని విమర్శించారు. బడికి, గుడికి.. చెట్టుకు, పుట్టకు రంగులు వేశారని ధ్వజమెత్తారు. సాక్షి పేపర్‌కు ప్రకటనల కింద రూ.1000 కోట్లు ఇచ్చారని ధ్వజమెత్తారు. సలహాదారులకు రూ. 700 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. రాయలసీమలో ప్రాజెక్టుల కోసం ఖర్చు పెట్టారా అని నిలదీశారు. మీ భూములను జగన్ రెడ్డి పేరుతో రాసుకుంటున్నారని.. ఇది చాలా ప్రమాదకరమైన విషయమన్నారు. బ్రిటిష్ కాలం నాటి నుంచి భూముల వివరాలు ఉన్నాయని... రేపు రాబోవు రోజుల్లో మీ పేరు మీద ఏమీ ఉండవని చెప్పారు. జగన్‌ను ఈ ఎన్నికల్లో గెలిపిస్తే మీ జీవితాలు తారుమారవుతాయని హెచ్చరించారు. భూములను కొట్టేయడానికి ఈ సైకో జగన్ ప్రణాళిక తయారు చేసుకున్నారని ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కింద రికార్డులు మార్చి దుర్మార్గులు వారి పేరు మీద మార్చుకుంటారని ధ్వజమెత్తారు. జగన్ 5 ఏళ్లలో వ్యవసాయని అస్తవ్యస్తంగా మార్చారని ఫైర్ అయ్యారు. రైతులను నష్టం చేశారని, రైతు కూలీలు దీనావస్థలో ఉన్నారని చెప్పుకొచ్చారు. తన హయాంలో 90? తో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చానని.. రాష్ట్రంలో వ్యవసాయం ఎత్తిపోయిందని చెప్పారు.కూటమి అధికారంలోకి వస్తే అన్నదాతలను ఆదుకుంటామని.. ప్రతి రైతుకు 20వేల రూపాయల ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చారు.మాజీ మంత్రి వివేకానందారెడ్డిని చంపిన హంతకులను జగన్ కాపాడుతున్నారని ధ్వజమెత్తారు. బుగ్గనకు ఏమి తెలీదంట..నంగనాచి ఆంట అని ఎద్దేవా చేశారు.తనకు విశ్వసనీయత లేదని చెబుతున్నారని.. తన విశ్వసనీయత ఏ మారుమూలకు వెళ్లినా తెలుస్తుందని చెప్పుకొచ్చారు.

ప్రజా వేదిక, రాజధాని విధ్వంసం అంటే ఎవరి పేరు చెబుతారని ప్రశ్నించారు. ఏపీకి 10 ఏళ్లయినా రాజధాని లేదని.. రాజధాని లేకుండా సైకో, దుష్టుడు చేశారని దుయ్యబట్టారు. తనది సామాజిక న్యాయం, జగన్‌ది సామాజిక ద్రోహమని అన్నారు. అన్ని కులాలకు న్యాయం చేసే బాధ్యత తనదని మాటిచ్చారు. ధర్మవరం సుబ్బారెడ్డిని ఒప్పించి టికెట్ కోట్లకు ఇచ్చానని చెప్పారు. సుబ్బారెడ్డికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. మాదిగలకు, మాలలకు సమ న్యాయం చేస్తామన్నారు. రాయలసీమలో బలిజలకు వైసీపీ ఒక్క సీటు అయినా ఇచ్చిందా అని నిలదీశారు. బలిజలకు రెండు సీట్లు కూటమి ఇచ్చిందని చంద్రబాబు తెలిపారు.

# చంద్రబాబును నమ్మితే అంతే సంగతులు

**- దుష్టచతుష్టయంతో పోరాడుతున్నా - బాబు గెలిస్తే సంక్షేమ పథకాలు మాయం - పొన్నూరు సభలో జగన్ హెచ్చరిక**

**గుంటూరు,ఏప్రిల్29:** చంద్రబాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలపెట్టడమేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు ఎలాంటివాడో చెప్పడానికి 2014 కూటమి మేనిఫెస్టో సరిపోతుందని మండిపడ్డారు. విలువలు, విశ్వసనీయత లేని బాబు.. ఎన్నికలయ్యాక మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేస్తాడని విమర్శించారు. గుంటూరు జిల్లా పొన్నూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం జగన్.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిపై నిప్పులు చెరిగారు. జననేత రాకతో పొన్నూరులో పండుగ వాతావరం నెలకొంది. సీఎం నినాదాలతో ప్రచార సభ మార్మోగిపోయింది. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. మరో రెండు వారాల్లో కురుక్షేత్ర సంగ్రామం జరగబోతుందన్నారు. ఈ యుద్ధంలో ఓ వైపు కౌరవ సేన, దృష్ట చతుష్టయం ఉందని విమర్శించారు. గతంలో ప్రభుత్వంలో ఉన్నప్పుడు అందరినీ మోసం చేసిన చరిత్ర ఆ కూటమిని దుయ్యబట్టారు. ఆయనకు మద్దతుగా రెండు జాతీయ పార్టీలు, ఉన్నాయని ఒక వదినమ్మ, ఒక దత్తపుత్రుడు, కొన్ని మీడియా సంస్థలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదవాడికీ మేలు చేసిన చరిత్రలేని వీళ్లంతా కూటమిగా చేరి ఇంటింటికీ మంచి చేసిన ఒకే ఒక్కడైన మీ జగన్‌తో యుద్ధం చేస్తున్నారన్నారు. వైఎస్ జగన్ నమ్ముకున్నది మిమ్మల్ని, పైనున్న ఆ దేవుడినే అని తెలిపారు. జగన్ పొత్తు ప్రజలతోనే ఉన్నారు. ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్లకు ప్రజల ఇంటి అభివృద్ధిని నిర్ణయించేవన్నారు. పేదల తలరాతలను నిర్ణయించేవని చెప్పారు. వైఎస్ జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని.. పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పతకాలన్నీ ఆగిపోతాయని తెలిపారు. ఈక్రమంలో కూటమి నేతలపై వ్యాఖ్యలను తీవ్రతరం చేశారు. ముఖ్యంగా చంద్రబాబు పై విమర్శలు చేశారు. ఎన్నికల్లో చంద్రబాబు సాధ్యం కాని హామీలతో మరోసారి మోసం చేస్తున్నారని, బాబును నమ్మడమంటే పులినోట్లో తలకాయ పెట్టినట్లేనని ఆరోపించారు. వైసీపీ అమలు చేసిన పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ తిరిగి అధికారంలోకి రావాలని, చంద్రబాబుకు వేస్తే పథకాలు ముగింపు అవుతాయని పేర్కొన్నారు. 14 ఏండ్ల పాటు సీఎంగా పనిచేసినా చంద్రబాబు గుర్తుకు వచ్చే పథకాలు ఏమైనా ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. పేదలకు ఏ ఒక్క మంచి పథకాలు లేవని ఆరోపించారు. జన్మభూమి కమిటీల మీద నమ్మకం ఉంటే అధికారంలో వస్తే తిరిగి ధైర్యంగా పునరుద్దరిస్తావా



లేదా అంటూ నిలదీశారు. వాలంటీర్ల వ్యవస్థను తిరిగి తీసుకొస్తానని వెల్లడించారు. 2014లోనూ జనసేన, బీజేపీతో కూటమి కట్టి ఎడాపెడా వాగ్దానాలు చేశారని, అధికారంలోకి వచ్చాక తుంగలో తొక్కి ప్రజల జీవితాలతో చెలగాటమాడారని ఆరోపించారు. రైతుల రుణమాఫీ, పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేయలేదని దుయ్యబట్టారు. ఆడబిడ్డ పుట్టిన వెంటనే రూ. 25 వేలు బ్యాంకులో డిపాజిట్ చేస్తామని అన్నారు. ఇంటికో ఉద్యోగం లేదంటే నెలకు రూ. 200. నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు తలరాతలు రాసే ఎన్నికలని, ప్రజలు ఆలోచించి మంచి చేసే పార్టీకి ఓటు వేయాలని కోరారు.సీఎం జగన్ పూర్తి ప్రసంగం విశ్వసనీయత ఉన్న ఈ ప్రభుత్వం మీద విలువలు లేని చంద్రబాబు ఎలా నోరుపారేసుకుంటున్నారో వింటున్నారు కదా అని అన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఏం చేశాడో చెప్పకుండా జగన్‌ను తిడుతున్నాడు. చంద్రబాబు నన్ను ఒక బచ్చా అంటున్నాడు. పోయేకాలం వచ్చినప్పుడు విలన్‌లందరికీ హీరో బచ్చాలనే కనిపిస్తాడు. నువ్వు బచ్చా అంటున్న నేను ఎన్నికల్లో ఒంటరిగా నిలబడి ధైర్యంగా పోరాడుతున్నానని సవాల్ చేశారు. చంద్రబాబు పేరు చెబితే గుర్తు వచ్చే ఒక్కమంచి పథకం అయినా ఉందా అన్నారు. చంద్రబాబు ప్రజలకు తాను చేసిన మేలు చెప్పి ఓట్లు ఎందుకు అడగలేకపోతున్నాడని ఎద్దేవా చేశారు. అమ్మ ఒడి, చేయూత, ఆసరా, సున్నావడ్డీ, ఈబీసీ నేస్తం, వాహనమిత్ర, పెన్షన్ వంటి పథకాలు నువ్వు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఐదేళ్లలో నేను అమలు చేసిన పథకాలనే అమలు చేస్తానని ఎందుకు చెబుతున్నావని అన్నారు. గత మేనిఫెస్టోలో చెప్పినవి 99 శాతం హామీలు అమలు చేశాం. లంచాలు, వివక్ష లేకుండా రూ. 2 లక్షల 70 వేల కోట్లు అందించాం

(మొదటి పేజీ తరువాయి)

### ఆరో విడత సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

జరగనుంది. అభ్యర్థులు మే 6వ తేదీలోగా నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. మే 7న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు మే 9తో ముగుస్తుంది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకూ 7 దశల్లో జరిగే ఎన్నికల ఫలితాలు జూన్ 4వ తేదీన వెలువడుతాయి. ఇప్పటికి 2 దశల్లో లోక్ సభ, కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాయి. ఏప్రిల్ 19న 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 నియోజకవర్గాల్లో తొలిదశ పోలింగ్ జరగగా.. 62 శాతంకు పైగా ఓటింగ్ నమోదైంది. ఏప్రిల్ 26న జరిగిన రెండో దశ ఎన్నికలు జరిగాయి.

### తెలంగాణలో మెజార్టీ సీట్లు బిజెపివే

రిజర్వేషన్లు తీసే ప్రసక్తే లేదని.. దీనిపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. సోమవారం ఉదయం చెన్నై నుంచి హైదరాబాద్ కు వచ్చిన ఆమెకు బీజేపీ నేతలు రైల్వే స్టేషన్లో ఘన స్వాగతం పలికారు. ఆమెతో పాటు తమిళనాడుకు చెందిన పలువురు బీజేపీ నేతలు వచ్చారు. తెలంగాణలో 10 రోజుల పాటు బీజేపీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయనున్నారు తమిళి సై. తెలంగాణ గవర్నర్ కు రాజీనామా చేసిన తమిళి సై తమిళనాడులోని చెన్నై (దక్షిణ) లోక్‌సభ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా తమిళిసై పోటీ చేశారు. దీనికి మొదటి దశలోనే పోలింగ్ జరిగింది. దీంతో తెలంగాణలో బీజేపీ తరపున ప్రచారం చేయడానికి వచ్చారు.

### బ్యాలెన్స్ కోల్పోయిన హెలికాప్టర్

అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "కాశ్మీర్ మాది. కశ్మీర్‌తో రాజస్థాన్, బీహార్‌లకు సంబంధం ఏంటని కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు. కాంగ్రెస్, లాలూ యాదవ్‌లు 70 ఏళ్లుగా ఆర్టికల్ 370ని తమ అక్రమ సంతానంగా చూసుకుంటున్నారు. ప్రధాని మోదీ రెండోసారి ప్రధాని అయ్యాక ఈ ఆర్టికల్‌ను రద్దు చేశారు" అని అన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

### మోడీని నమ్ముకుంటే మోసపోవడమే

ఏర్పడిందన్నారు.40 కోట్ల ఖాతాలు తెరిపించిన మోదీ... ఒక్క పైసా కూడా పేదల ఖాతాల్లో వేయలేదన్నారు. కర్ణాటక నుంచి 26 ఎంపీలను ఇస్తే... మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఒకటే కేబినెట్ పదవన్నారు. మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఏమీ లేదని.. ఖాళీ చెంబు తప్ప అంటూ విరుచుకుపడ్డారు. కరువు వస్తే కనీసం బెంగుళూరుకు నీళ్లు కూడా ఇవ్వలేదన్నారు. నరేంద్ర మోదీ ప్రజలను నమ్మించి మోసం చేశారని.. అలాంటి మోదీని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు అండగా ఉండే కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు. సమర్థుడు, ప్రజల కోసం కొట్లాడే వారికే ఓటువేసి గెలిపించాలన్నారు. ఇక్కడ కాంగ్రెస్‌కు ఒక్క ఓటు వేస్తే... ఇక్కడున్న ముగ్గురు నాయకులు ప్రజలకు సేవ చేస్తారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకే మోదీ 400 సీట్లు కావాలంటున్నార న్నారు.

### ముగిసిన నామినేషన్ల ఘట్టం

అధికారులు విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు మే 13వ తేదీన పోలింగ్ జరగనుంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు 893 మంది నామినేషన్లు దాఖలు చేశారు. వారిలో 271 మంది అభ్యర్థుల నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. మిగిలిన 622 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమెదించారు. ఏప్రిల్ 26న నామినేషన్లను పరిశీలించారు. అత్యధికంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గం పరిధిలో 114 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆ తర్వాత చేవెళ్లలో 66 మంది, పెద్దపల్లిలో 63 మంది, భువనగిరిలో 61 మంది, సికింద్రాబాద్, హైదరాబాద్‌లలో చెరో 57 మంది, నల్లగొండలో 56, మెదక్ 54, కరీంనగర్ 53, వరంగల్ 58, ఖమ్మం 45, మహబూబ్‌నగర్ 42, నిజామాబాద్ 42, జహీరాబాద్ 40, నాగర్ కర్నూల్ 34, మహబూబాబాద్ 30, ఆదిలాబాద్‌లో 23 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇక సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికకు 24 మంది అభ్యర్థులు 50 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అందులో 21 మంది నామినేషన్లను అధికారులు ఆమోదించారు.

### సిఎం రేవంత్‌కు ఢిల్లీ పోలీసులు సమన్లు

ఫేక్ వీడియోల కేసులో రేవంత్‌కు సమన్లు పంపిన పోలీసులు, మే 1న విచారణకు రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఉపయోగించిన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌ను సైతం విచారణకు తీసుకురావాలని సమన్లలో పేర్కొన్నారు. హోంమంత్రిత్వ శాఖ, బీజేపీ పార్టీ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రేవంత్‌కు పోలీసులు సమన్లు పంపడం చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం ఐటీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇదిలా ఉండగా.. అమిత్ షా ఇటీవల తెలంగాణ పర్యటించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రసంగిస్తూ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. అయితే, షా ప్రసంగాన్ని పలువురు వక్రీకరించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీనిపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మరోవైపు ఫేక్ వీడియోపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సైతం స్పందించింది. ఈ మేరకు నకిలీ వీడియోలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. హోంశాఖ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపింది.

### మోడీ బహిరంగంగా

తీర్చిదిద్దాలనేదే మా సంకల్పం అని మోడీ అన్నారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం బెంగళూర్‌ని టెక్ హబ్ నుంచి ట్యాంకర్ హబ్‌గా మార్చారని, నగరంలో నెలకొన్న నీటి సంక్షోభాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ట్యాంకర్ మాఫియాకు ప్రభుత్వం సాయం చేసిందని దుయ్యబట్టారు. ట్యాంకర్ మాఫియా కాంగ్రెస్‌కి కమీషన్ చెల్లించిందని ఆయన పేర్కొన్నారు. ఈ ర్యాలీలో బీజేపీ నేత బీఎస్ యడియూరప్ప, బీజేపీ అభ్యర్థులు, బాగల్‌కోట్, విజయపుర ఎంపీలు పీసీ గద్దిగౌడర్, రమేష్ జిగాజినాగి తదితరులు పాల్గొన్నారు.

### నేడు తెలంగాణ పదో తరగతి ఫలితాలు

**హైదరాబాద్:** తెలంగాణ పదో తరగతి పరీక్షల ఫలితాల కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న విద్యార్థులకు అలర్ట్. పదో తరగతి ఫలితాలను విడుదల చేసేందుకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. నేడు ఉదయం 11 గంటలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో సెక్రటరీ బుర్రా వెంకటేశం టెన్త్ ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ మేరకు ఇప్పటికే విద్యాశాఖ ప్రకటన కూడా వెలువరించింది. టెన్త్ ఫలితాల ప్రకటన అనంతరం టీవీ9 తెలుగు అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను నేరుగా ఒక్క క్లిక్‌తో చెక్ చేసుకోవచ్చు. కాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2023-24 విద్యా సంవత్సరానికి గానూ మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు 2,676 పరీక్ష కేంద్రాలలో పదో తరగతి పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు దాదాపు 5 లక్షలకు మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఓ వైపు పరీక్షలు జరుగుతుండగానే మూల్యాంకన ప్రక్రియ కూడా ప్రారంభించగా.. ఏప్రిల్ 20 నాటికి మూల్యాంకన ప్రక్రియ కూడా పూర్తి చేశారు. పది రోజుల్లో రోజుల్లో డీ కోడింగ్ ప్రక్రియ పూర్తి చేసిన బోర్డు.. ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగారాష్ట్ర వ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరయ్యారు. మే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ ఏడాది తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను ముందుగానే నిర్వహించి, మూల్యాంకనం కూడా త్వరితగతిగానే పూర్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే ఇంటర్, టెన్త్ పరీక్షల ఫలితాలు వెలువరించిన సంగతి తెలిసిందే. ఇక తెలంగాణలోనూ ఇప్పటికే ఇంటర్మీడియట్ ఫలితాలు ప్రకటించిన విద్యాశాఖ మంగళవారం పదో తరగతి ఫలితాలను కూడా ప్రకటించనుంది.




మృతి చెందారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో వడదెబ్బతో ఇద్దరు మరణించారు. కొమురం భీం జిల్లాలో ఒకరు, మంచిర్యాల జిల్లాలో మరొకరు మృత్యువాత పడ్డారు. కొమురం భీం జిల్లా, కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారమ్ 2 లో గుర్తుతెలియని వృద్ధుడు వడదెబ్బకు మరణించాడు. అలాగే మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలోని వినాయక్ నగర్ కు చెందిన మేడిశెట్టి మహేశ్ మరణించాడు. కాగా.. గత శుక్రవారం వేములవాడ లోని అచ్చన్నపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న బీహార్ కు చెందిన శంకర్ సదా వడదెబ్బ తగిలి చనిపోయాడు.

### ఎన్నికలు వచ్చినప్పుడల్లా బెదిరింపులు

ఓ బహిరంగ సభలో రిజర్వేషన్ల అంశంపై మాట్లాడారు.. ఆ వీడియోను ఎడిటింగ్ చేసి.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు రద్దు చేస్తాం అన్న అర్థం వచ్చేలా వీడియో రిలీజ్ అయ్యిందని.. అది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో సర్క్యులేట్ అయ్యిందని.. దీంతో నోటీసులు ఇచ్చినట్లు చెబుతున్నారు ఢిల్లీ పోలీసులు. అమిత్ షా తెలంగాణాలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన వీడియోని ఎడిట్ చేసిన వీడియో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. సిద్దిపేటలో ఎన్నికల ప్రచారంలో ప్రసంగించిన అమిత్ షా.. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు.

# మోడీ నామ జపంతోనే ఎన్నికల ప్రచారం!

మోడీ నామ జపంతో ఎన్నికల ప్రచారం సాగుతోంది. మళ్లీ మోడీ రావాలన్న ఏకైక నినాదంతో బిజెపి ముందుకు వెళుతోంది. పదేళ్లో అనేకానేక సమస్యలకు పరిష్కారం దొరకలేదు. వాటికి సమాధానం లేదు. మరసో ఐదేళ్ళ అధికారం అప్పగిస్తే ఏం చేస్తారో కూడా హామిా లేదు. ఇకపోతే కాంగ్రెస్ మేనిఫెస్టోను, కాంగ్రెస్ ప్రతిపాదించిన హామీలను విమర్శిస్తున్న బిజెపి ఇందులో ఎదురుదాడి చేసే ప్రయత్నాలు తప్ప ప్రజలకు బలమైన హామీ ఇవ్వడం లేదు. ప్రధానంగా జీఎస్టీ, ఉద్యోగాల కల్పన, గ్యాస్, తదితర అంశాలపై సూటిగా సమాధానం చెపపడం లేదు. ఎంతసేపు అయోధ్య, ఆర్టికల్ 370 తొలగింపు వంటి వాటినే బిజెపి ప్రధానంగా ప్రస్తావిస్తోంది.కొద్ది ఏళ్ళ క్రితం వరకు తమది 'విలక్షణమైన పార్టీ' అని బిజెపి నేతలు గర్వంగా చెప్పుకొనేవారు. మిగిలిన పార్టీలు వ్యక్తుల చుట్టూ తిరుగుతూ ఉంటె బిజెపి మాత్రం విధానాలు, దేశ భవిష్యత్, ప్రజల శ్రేయస్సు ఆధారంగా నిర్ణయాలు తీసుకొంటుండేది. వ్యక్తులు ఎంతటి గొప్పవారైనప్పటికీ వారికి కొన్ని పరిమితులు ఉండేవి. కానీ మోడీ వచ్చాక ఆయన చెప్పిందే పార్టీలో ఓకే అన్న విధంగా తాయరయ్యింది. బిజెపిలో వాజపేయి, అద్వానీ తిరుగులేని నేతలుగా ఉన్న సమయంలో కూడా అంతర్గతంగా కీలక అంశాలపై గంభీరమైన వాదోపవాదాలు జరుగుతూ ఉండెడివి. వారిద్దరూ ప్రతిపాదించిన అంశాలను సైతం కొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తూ తమ వాదనలు వినిపించుకో గలిగేవారు. కానీ ఇప్పుడు అటువంటి పరిస్థితి కనిపించడం లేదు. ఈ ఎన్నికలు కేవలం మోడీని మూడోసారి ప్రధానిగా ఎన్నుకునేం దుకు మాత్రమే జరుగుతున్నాయి. అంతకు ముందు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళను పరిగణనలోకి తీసుకోవలసిన అవసరంలేదన్న చందంగా బిజెపి ప్రచారం సాగుతోంది. టూ పరోక్షంగా సంకేతాలిచ్చారు. కర్నాటకలో ఆరు గ్యారంటీలు ప్రకటించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి 'మోడీ గ్యారంటీ' అంటూ బిజెపి ప్రచారం చేపట్టింది. ఈ ఎన్నికలలో 400 సీట్లతో తిరుగులేని విజయం సాధించాలని బిజెపి పట్టుదలతో కృషి చేస్తున్నట్లుంది. దేశ ప్రజలు ఎదుర్కొంటున్న కీలక అంశాలను ప్రస్తావించకుండా కేవలం మోడీ నాయకత్వం తిరుగులేదని చూపుతూ అవతార పురుషుడిగా కీర్తిస్తున్నారు. ఎమర్జెన్సీ సమయంలో 'ఇందిర ఇండియా- ఇండియా ఇందిర' అని పేర్కొనడం ద్వారా అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు దేవకాంత్ బారువా రాజకీయాలలో వ్యక్తి ఆరాధనను పరాకాష్ఠకు తీసుకెళ్లారు. కానీ నేడు పరిస్థితులు అంతకన్నా దారుణంగా మారుతున్నాయి. ప్రస్తుతం జరుగు తున్న ఎన్నికలకు బిజెపి విడుదల చేసిన ఎన్నికల ప్రణాళిక 'సంకల్ప్ పత్ర' అందుకు అద్దం పడుతుంది. ఇందులో కేవలం మోడీని పొగడడం తప్ప మరోటి కానరావడం లేదు. కాంగ్రెస్ హామీలను ప్రస్తావించడం లేదు. వారికన్నా బెటర్‌గా చేస్తామని చెప్పడం లేదు. కేవలం మోడీ..మోడీ..మోడీ అన్న నామ జపంతో ఎన్నిలకను ముగించాలని చూస్తున్నారు. బిజెపి ఎన్నికల ప్రణాళికలను సైతం 'మోడీ గ్యారంటీలు'గా పేర్కొంటున్నారు. మోడీ సైతం ఇది మోడీ గ్యారెంటీ అని ప్రచారం చేసుకుంటున్నారు. పార్టీలో అంతా ఆయనను ఓ గొప్ప నేతగా పేర్కొనడాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ స్వయంగా ఆయన కూడా 'మోడీ ఉన్నారు కాబట్టి దేశం అభివృద్ధి చెందుతుంది. దేశం భద్రంగా ఉంది. ప్రజలు సంతోషంగా ఉన్నారు' అన్నట్టు మాట్లాడుతున్నారు. తమ పార్టీ, ప్రభుత్వం కాకుండా తాను ప్రజలకు భరోసా అన్నట్లుగా వ్యవహారి స్తున్నారు. పార్టీకి అతీతమైన నేత గా చెప్పుకొనే ధోరణి ప్రజాస్వామ్య స్ఫూర్తిని అపహాస్యం చేస్తున్నట్లే కాగలదు. ఎన్నికల ప్రణాళికలో నిర్దుష్టమైన హామీలు, కార్యప్రణాళికలను ప్రజల ముందుంచే ప్రయత్నం చేయలేదు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, రైతుల ఆందోళనలు, చైనా నుండి ఎదురవుతున్న ఆర్థిక దురాక్రమణలు వంటి తీవ్రమైన అంశాలను ప్రస్తావించే సాహసం చేయలేదు. కేవలం పక్షం రోజుల ముందు నియమించిన ఎన్నికల ప్రణాళిక కమిటీ ఓ ఎన్నికల ప్రసంగం మాదిరిగా 'సంకల్ప్ పత్ర'ను తయారు చేసినట్లు కనిపిస్తుంది. ఇప్పటికే అమలులో ఉన్న సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా, మరింత ఎక్కువ మందికి ప్రయోజనం చేకూరే విధంగా అమలు పరుస్తామని, పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపడతామని, ఆయుధాలను దిగుమతి చేసుకొనే స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి దేశాన్ని తీసుకెదుతున్నామని.. ఇటువంటి కొన్ని అంశాలను ప్రముఖంగా ప్రస్తావించారు. వీటితో పాటు ఒకే దేశం ఒకే ఎన్నికలు, ఉమ్మడి పౌరస్మృతి అంశాలను కీలకంగా ప్రస్తావించారు. ఆర్టికల్ 370 రద్దు కావడం, అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తి కావడంతో గత దశాబ్దాలుగా బిజెపి ఎన్నికల ప్రణాళికలలో కనిపించే ఈ అంశాలు ఇప్పుడు ప్రస్తావించాల్సిన అవసరం ఏర్పడలేదు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో శాంతిభద్రతలు మెరుగన్నట్లు పేర్కొనడం మినహా ఆ ప్రాంత సమస్యలను ప్రస్తావించలేదు. ఈశాన్య రాష్ట్రాల్లో అక్రమ వలసలను అరికట్టేందుకు జాతీయ పౌరసత్వ రిజిస్టర్ తయారు చేస్తామని 2019లో చేసిన హామీ గురించి ఇప్పుడు కనీసం ప్రస్తావించలేదు. ఈ విషయమై మాట్లాడేందుకు కూడా బిజెపి నేతలు



ఎవ్వరూ సిద్ధపడటం లేదు. పైగా, ఇప్పుడు ఈశాన్య రాష్ట్రాలలో 'శాంతియుత పరిస్థితులు నెలకొల్పడం', రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాలు పరిష్కరించడం, సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని దశలవారీగా ఉపసంహరించడం వంటి కొత్త అంశాలను ప్రస్తావించారు. 2019 ఎన్నికల ప్రణాళికలో 2022 నాటికి రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. తాజా ఎన్నికల ప్రణాళికలో కనీసం ఆ అంశాన్ని ప్రస్తా వించనేలేదు. గత రెండు, మూడేళ్ళుగా రైతుల ఆదాయం గురించి బిజెపి నేతలు ఎవ్వరూ మాట్లాడటం లేదు. కనీసం వారి ఆదాయం ఏమేరకు పెరిగిందో కూడా చెప్పే ప్రయత్నం చేయడం లేదు. వీలయినంతగా వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర పెంచుతామని స్పష్టతలేని హామీ ఇవ్వడం మినహా, రైతులు చేస్తున్న ఆందోళనల గురించి స్పందన కనిపించడం లేదు. ఈ క్రమంలో ప్రజలు పదేళ్లుగా మోడీని నమ్మారు. ఇప్పుడు కూడా నమ్మితే ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందా అన్నది బిజెపి నేతలు చెప్ఆపలి.

# ప్రాంతీయ పార్టీల మనుగడపై బిజెపి దెబ్బ

### ఇడి, సిబిఐ వేధింపులతో దెబ్బతీసే యత్నం



**న్యూఢిల్లీ,ఏప్రిల్29:** ఎట్టకేలకు బిజెపి కోరుకున్నట్లుగా అరవింద్ కేజ్రీవాల్ ఆయన పరివారం జైలుకు వెళ్లింది. హేమంత్ సోరేన్ కూడా జైలులోనే ఉన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యసీ కవిత కూడా జైలులోలనే ఉన్నారు. మొత్తంగా ప్రాంతీయ పార్టీల నేతలను భయపటెటడం ద్వారా బిజెపి దేశంలో బలమైన రాజకీయ పార్టీగా తిరుగులేకుండా చేసుకోవడం కోసం ఎత్తులు వేస్తోంది. బిజెపి మళ్లీ అధికారం లోకి వస్తే మరింతగా వేదింపులు తప్పవన్న బయం కూడా ఉంది. దీంతో ప్రాంతీయ పార్టీలకు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. జార్ఖండ్ ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందువల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. లోక్‌సభ ఎన్నికలకోసం మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశమవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు.

కాని 9 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రాంతీయ పార్టీల్లో అధికారంలో ఉన్న వైసీపీ రెండోసారి ఎన్నికల్లోనే సంకట పరిస్థితిలో పడింది. తెలుగుదేశంతో రాజకీయంగా పోరాడే బదులు ఎన్నికల సమయంలో కేసులు మోపడమే వైసీపీ అత్మరక్షణలో పడిందనడానికి నిదర్శనం. నిజానికి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలిగారు. గుజరాత్, గోవాలో కాంగ్రెస్ ఓట్లను చీల్చారు, తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది.

పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను సిఎం పదవి వీడేలా చేసింది. దేశంలో అనేక చిన్నా చితక, ఉప ప్రాంతీయ పార్టీలు మోదీ భయంతో బీజేపీతో చేతులు కలపక తప్పడం లేదు. ఈ నేపథ్యంలో 2024 ఎన్నికల తర్వాత ఎన్ని ప్రాంతీయ పార్టీలు ఉంటాయో, ఎన్ని మిగిలిపోతాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది.

# కాశ్మీర్‌లో భారీగా హిమపాతం

### వర్షాలతో వరదల భయం

**శ్రీనగర్,ఏప్రిల్29** ఓ వైపు భారీ వర్షం ..మరోవైపు ఎడతెగక కురిసే మంచుతో జమ్మూకాశ్మీర్ వణికిపోతోంది. దీంతో అధికారులు అప్రమత్తమై జాగ్రత్త చర్యలు చేపట్టారు. జమ్మూకశ్మీర్‌లో భారీ వర్షం కురుస్తుండటంతో వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ వర్షం కారణంగా నదులు, కాలువల నీటిమట్టం పెరిగింది. భారీ వర్షం కురియడంతోపాటు ఎగువ ప్రాంతాల్లో తెల్లవారు జామునుంచి మంచు వర్షం కురుస్తోంది. సోనామార్గ్‌లో తాజాగా కురిసిన మంచు 3 అంగుళాలకు పైగా పేరుకుపోవడంతో శ్రీనగర్-లు?? జాతీయ రహదారి మూసివేశారు. అంతేకాదు జోజిలా, సాధన టాప్, రజ్దాన్ పాస్, దావర్ గురేజ్, తులైల్ గురేజ్, మచిల్, కొంగ్‌డోరి, మెయిన్ గుల్‌మార్గ్, సింథాన్ టాప్, మొఘల్ రోడ్‌లలో కూడా భారీ హిమపాతం ముంచేసింది. కాశ్మీర్‌లో రానున్న కొన్ని రోజుల పాటు ఎక్కువ వర్షాలు, తేలికపాటి మంచు కురుస్తుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇక్కడ కొనసాగుతున్న వర్షాల కారణంగా రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. మంగళవారం మధ్యాహ్నం నుంచి బుధవారం ఉదయం వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే సోమవారంతో పోలిస్తే తీవ్రత, ప్రభావం తక్కువగానే ఉండబోతోంది. కొన్ని చోట్ల ఆకస్మిక వరదలు, తీవ్రమైన వడగళ్ల వాన, బలమైన గాలులు, ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని అధికారులు హెచ్చరించారు. మే 1వ తేదీ వరకు జమ్మూ-శ్రీనగర్ హైవేపై ప్రయాణించవద్దని ప్రజలకు అధికారులు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కాశ్మీర్‌లో వరద ముప్పు ప్రమాదం లేదని కాశ్మీర్‌లోని నీటిపారుదల, వరద నియంత్రణ (ఐ అండ్ ఎఫ్‌సి) విభాగం ప్రజలకు హామీ ఇచ్చింది. వాతావరణ పరిస్థితిని తమ డిపార్ట్‌మెంట్ చురుకుగా పర్యవేక్షిస్తున్నదని, ప్రస్తుతానికి భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. జీలం నది, ఇతర నీటి వనరులలో నీటి మట్టాన్ని గంట ప్రాతిపదికన అంచనా వేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.జీలం నది, చుట్టుపక్కల నివసించే ప్రజలు, పర్యాటకులకు శ్రీనగర్ పరిపాలన అధికారులు హెచ్చరిక జారీ చేశారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసర సమయంలో వరద నియంత్రణ గది ద్వారా జారీ చేయబడిన ఫోన్ నంబర్లకు సంబంధించిన సమాచారం ఇవ్వాలి. ప్రతికూల వాతావరణం, హిమపాతం హెచ్చరిక కారణంగా కుప్వారాలో పాఠశాలలకు సెలవులు ఇచ్చారు.

# ఎపిలో త్రిముఖ పోరు

### గట్టి పోటీని ఇస్తున్న కాంగ్రెస్
### సీట్లు సంపాదించడమే లక్ష్యంగా బిజెపి

**అమరావతి,ఏప్రిల్29:** ఎపిలో కేవలం టిడిపి, జనసేన,బిజెపిలు కలసి పొత్తులు పెట్టుకోవడం, షర్మిల రాకతో కాంగ్రెస్ పుంజుకోవడంతొ ఎవరు ఎవరిని దెబ్బకొడ తారన్న ఆందోళన కలుగుతోంది. అధికార వైసిపి గుంభనంగా ఉన్నా..షర్మిల రాకతో ఆ పార్టీనూ కొంద ఆందోళన కనిపిస్తోంది. ఎందుకంటే షర్మిల రాకతో కాంగ్రెస్ కూడా చురుకుగా మారింది. ఈ క్రమంలో రానున్న ఎన్నికల్లో త్రిము పోటీ అనివార్యం అయ్యింది. కాంగ్రెస్, వైకాపా, ఎన్‌డిఎ కూటమిలు పోటీ పడబోతు న్నాయి. కమ్యూనిస్టుల మద్దుత కారణంగా కాంగ్రెస్ కూడా గట్టి పోటీని ఇస్తోంది. ఏపీలో పొత్తులతోనే బీజేపీ రాజకీయాలను నెరుపుతోంది. పార్లమెంటులో కొన్నయినా సీట్లు గెలవాలన్నది ఆ పార్టీ లక్ష్యంగా ఉంది. మిగిలిన రాష్ట్రాల మాదిరిగా ఏపీలో కనీస స్థాయిలో పార్టీ పుంజుకోవడం లేదు. దీనికి కారణం పొత్తులేనని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తోంది. పొత్తు ఉన్నప్పుడు ఒకటి, రెండు స్థానాల్లో విజయం సాధించడం.. లేకపోతే కనీస స్థాయిలో ఓట్లు, సీట్లు సాధించలేని పరిస్థితిలో పార్టీ ఉండడం పట్ల అగ్రనాయకత్వం దృష్టి సారించింది. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే ప్రధాన పార్టీలు నుంచి కీలమైన వ్యక్తులను పార్టీలోకి తీసుకురావడంతోపాటు ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉత్తమమమని ఆ పార్టీ కేంద్ర నాయకత్వం భావించింది. ఈ క్రమంలో సీట్ల కోసం క్షేత్రస్థాయిలో గట్టిగా పని చేసేందుకు అవకాశముంటుందని చెబుతున్నారు. ఆ దిశగా ఇప్పుడు బీజేపీ చర్యలను ముమ్మరం చేసినట్టు చెబుతున్నారు. టీడీపీ, జనసేనతో పొత్తు కారణంగా కొన్ని ఎంపి సీట్లు సాధించవచ్చని బీజేపీలో కొంత మంది నేతలు బలంగా విశ్వసిస్తూ వచ్చారు. ఇప్పటికే కీలక అభ్యర్థులను పోటీలో దింపేందుకు అనుగుణంగా ఆ పార్టీ దృష్టి సారించింది. ప్రధాన పార్టీలు నుంచి బీజేపీలోకి వచ్చే వారిపైనా నాయకులు దృష్టి సారించారు. ఇతర పార్టీల్లోని ముఖ్య నాయకులను ఆహ్వానించడం ద్వారా స్థానికంగా కొంత బలోపేతం కావచ్చని పార్టీ నాయకత్వం భావిస్తోంది. బీజేపీ తాజాగా తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల్లో వ్యతిరేకంగా ఉండడంతో వీరి ఆలోచన ఎలా ఉండబోతుందన్న దానిపైనా ఆసక్తి నెలకొంది. ఇప్పటినుంచే 2029 నాటికి రోడ్ మ్యాప్ వేయాలన్నది వారి మొదటి లక్ష్యం. ఏపీలో గెలిచే సీట్లుపై బీజేపీ లెక్కలు వేసుకుంటోంది.

# ఎండల తీవ్రతతో జనంలో ఆందోళన

### బయటకు రావాలంటేనే భయం




**హైదరాబాద్,ఏప్రిల్29:** తెలంగాణవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. మధ్యాహ్నానికే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. ఎండలతో జనం జంకుతున్నారు. మరో వైపు రాగల ఐదురోజుల్లోనూ వేడి, తేమ వాతావరణ పరిస్థితులు ఉంటాయని.. అదే సమయంలో వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలంగాణలోని చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగానే నమోదయ్యాయి. ఆదివారం నల్గొండ జిల్లా మాడుగులపల్లిలో అత్యధికంగా 45.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని టీఎస్‌డీపీఎస్ తెలిపింది.ఆ తర్వాత అశ్వాపురం (కొత్తగూడెం) 45.3, మంగపేట (ములుగు) 45.3, తిమ్మాపూర్ (నల్గొండ) 45.2, కొత్తపల్లి గోరి (భూపాలపల్లి) 45.2, ధర్మవరం (ములుగు) 45.2, ఇబ్రహీంపేట (నల్గొండ) 45.1, అలుబాక-జెడ్ (ములుగు) 45.1, పాన్గల్ (వనపర్తి) 45.1, మాటూర్ (నల్గొండ) 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ విభాగం వివరించింది. సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాలలో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

# కాంగ్రెస్‌కు అభ్యర్థి వెన్నుపోటు

### బిజెపి మాయలో పడి నామినేషన్ ఉపసంహరణ


**ఇండోర్,ఏప్రిల్29:** లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీకి మరో గట్టి దెబ్బ తగిలింది. ఇండోర్ కాంగ్రెస్ అభ్యర్థి అక్షయ్ కాంతి బమ్ తన నామినేషన్‌ను సోమవారంనాడు ఉపసంహరించుకున్నారు. నామినేషన్ ఉపసంహరణ కోసం బీజేపీ ఎమ్మెల్యే రమేష్ మండోలాతో కలిసి ఆయన కలెక్టర్ కార్యాలయానికి వెళ్లడం కాంగ్రెస్ పార్టీని కలవరపాటుకు గురిచేసింది. ఇండోర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ సిట్టింగ్ ఎంపీ శంకర్ లాల్వానిపై బమ్‌ను కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా నిలబెట్టింది. మే 13న ఈ నియోజకవర్గంలో పోలింగ్ జరగాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ నామినేషన్‌ను బమ్ ఉపసంహరించున్నట్టు రిటర్నింగ్ అధికారి ధ్రువీకరించారు. ఈ నేపథ్యంలో బీజేపీలోకి బమ్‌ను స్వాగతిస్తున్నామంటూ బీజేపీ సీనియర్ నేత, రాష్ట్ర మంత్రి కైలాష్ విజయవర్గీయ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు వీడీ శర్మ సారథ్యంలో అక్షయ్ బాంత్ బమ్‌ను బీజేపీలోకి ఆహ్వానిస్తున్నామంటూ ఆయన పోస్ట్ చేశారు. మరోవైపు, మధ్యప్రదేశ్ మాజీ మంత్రి, విదిశ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి శివరాజ్ సింగ్ చౌహాన్ సైతం కాంగ్రెస్ పార్టీకి చురకలు వేశారు. అభ్యర్థులు సైతం పార్టీలో ఇమడలేని పరిస్థితిలో గ్రాండ్ ఓల్డ్ పార్టీ (కాంగ్రెస్)లో ఉందని ఆయన విమర్శించారు. మే 13న ఇండోర్‌తో సహా రాష్ట్రంలోని 7 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. మధ్యప్రదేశ్‌లో నాలుగు విడతల్లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 19, ఏప్రిల్ 26న మొదటి, రెండో విడత ఎన్నికలు జరుగగా, తదుపరి రెండు విడతలు మే 7, మే 13న జరుగనున్నాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. పార్లమెంటరీ ప్రాతినిధ్యం ప్రకారం 29 లోక్‌సభ స్థానాలతో మధ్యప్రదేశ్ 6వ అతి పెద్ద రాష్ట్రంగా ఉంది. వీటిలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 10 సీట్లు రిజర్వ్ కాగా, తక్కిన 19 అన్-రిజర్వ్‌డ్ సీట్లు.

# మోడీని నమ్ముకుంటే మోసపోవడమే

### - కొత్త గ్యారెంటీల్లో నమ్మకం లేదు - కర్నాటక ప్రచారంలో సిఎం రేవంత్


**బెంగళూరు,ఏప్రిల్29:** మోడీ ఇచ్చిన గ్యారెంటీలకు దిక్కులేదు..కొత్తగా ఆయన చెప్పే గ్యారెంటీలేమిటని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఐదు గ్యారంటీలను అమలు చేసిన ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వమన్నారు. తెలంగాణలోనూ ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేసుకున్నామని చెప్పుకొచ్చారు. పదేళ్లలో మోదీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. నల్లధనాన్ని తెచ్చి ప్రజల ఖాతాల్లో వేస్తామని మోదీ మోసం చేశారన్నారు.కర్ణాటకలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతోంది.

# గుండెపోటు రాకుండా ఉండాలంటే..!




పెరుగుతున్న చలితో అనేక ఆరోగ్య సంబంధిత సమస్యల ప్రమాదం కూడా పెరుగుతుంది. ఈ సీజన్‌లో మన రోగనిరోధక శక్తి తరచుగా చాలా బలహీనంగా మారుతుంది. దీని కారణంగా మనం సులభంగా అంటువ్యాధులు, కాలానుగుణ వ్యాధుల బారిన పడతాము. ఇది మాత్రమే కాదు.. ఈ కాలంలో అనేక దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం కూడా గణనీయంగా పెరుగుతుంది. చలికాలంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. అయితే ఈ కాలంలో హృద్రోగులు తమను తాము ప్రత్యేకంగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ సీజన్‌లో గుండెపోటు ముప్పు పెరుగుతుంది. కఠినమైన చలికాలంలో మన జీవనశైలి తరచుగా చాలా మారుతుంది. చలికాలంలో బద్ధకం కారణంగా ప్రజలు తరచుగా శారీరక శ్రమను తగ్గించుకుంటారు. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. మీరు లేదా మీ చుట్టుపక్కల ఎవరైనా హార్ట్ పేషెంట్ అయితే మీరు ఈ సీజన్‌లో వారిని ఈ మార్గాల్లో జాగ్రత్తగా చూసుకోవచ్చు. చలికాలం వచ్చిందంటే గుండెపోటు కేసులు చాలా వేగంగా పెరుగుతాయి. అయితే చలికాలంలో గుండెపోటు కేసులు ఎందుకు పెరుగుతాయో మీరు ఆలోచిస్తున్నారా?. ఎందుకంటే శీతాకాలంలో చలి కారణంగా మీ రక్తనాళాల పని తీరు తగ్గుతుంది. దీని కారణంగా మీ రక్తపోటు పెరుగుతుంది. మరియు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. మీ హృదయ స్పందన రక్తపోటును పెంచుతుంది. ఇది గుండె జబ్బులకు ప్రమాద కారకం. ఇటువంటి పరిస్థితిలో శీతాకాలంలో గుండె జబ్బుల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి మీరు ఈ క్రింది పద్ధతులను అనుసరించవచ్చు. శీతాకాలం ఆహారం పరంగా ఉత్తమ సీజన్‌గా పరిగణించబడుతుంది. ఈ సీజన్‌లో మీ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే మీ ఆహారంలో పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చుకోవడం చాలా ముఖ్యం. శీతాకాలంలో ఆరోగ్యకరమైన గుండె కోసం మీరు మీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, గింజలు, పౌల్ట్రీ, తృణధాన్యాలు వంటి ఆహారాలను చేర్చుకోవచ్చు. అలాగే మద్యం, ధూమపానం, అదనపు చక్కెర, సోడియం, ట్రాన్స్ ఫ్యాట్ ఉన్న ఆహారాలు కూడా ఈ కాలంలో దూరంగా ఉండాలి. చలికాలంలో దాహం తక్కువగా ఉండటం వల్ల ప్రజలు తక్కువ నీరు తాగుతారు. అయితే ఏ సీజన్‌లోనైనా ఆరోగ్యంగా ఉండాలంటే హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం. హైడ్రేటెడ్‌గా ఉండటం వల్ల శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది మీ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. ఈ రోజుల్లో ప్రజల జీవనశైలి, చాలా కారణాల వల్ల ఒత్తిడికి గురవుతున్నారు. పేలవమైన మానసిక ఆరోగ్యం లేదా ఒత్తిడి మన గుండెపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇటువంటి పరిస్థితిలో మీరు నిపుణుడి సహాయంతో ఒత్తిడిని తగ్గించడానికి ప్రయత్నించవచ్చు.

# తిప్పతీగని ఇలా తీసుకుంటే నష్టమా!




ఆయుర్వేదంలో చాలా అనారోగ్య సమస్యలను నయం చేయడంలో ఔషధంగా దీనిని వాడుతూ ఉంటారు. తిప్పతీగ జ్యూస్, పౌడర్ రూపంలో మనకు బయట కూడా లభిస్తూ ఉంటుంది. చాలా మంది కూడా దీనిని ఔషధంగా తీసుకుంటూ ఉన్నారు.అయితే కేవలం తిప్పతీగ జ్యూస్ ను తీసుకోవడానికి బదులుగా తిప్పతీగ ఇంకా పసుపును కలిపి తీసుకోవడం వల్ల మనం చాలా ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. తిప్ప తీగ, పసుపు రెండూ కూడా ఎన్నో ఔషధ గుణాలను ఇంకా ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి.వీటిని కలిపి తీసుకోవడం వల్ల మనం ఖచ్చితంగా చక్కటి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. తిప్ప తీగ ఇంకా పసుపు నీటిని తయారు చేసుకోవడం చాలా సులభం. ఇందుకోసం ఒక గిన్నెలో ఒక గ్లాస్ నీటిని తీసుకుని వేడి చేయాలి. ఆ నీళ్లు వేడయ్యాక ఇందులో మిరియాల పొడి, పసుపు, దాల్చిన చెక్క, అల్లం తురుము, తిప్ప తీగ పొడి ఇంకా పుదీనా ఆకులు వేసి వేడి చేయాలి. ఈ నీటిని మరో నిమిషం పాటు అలాగే మరిగించి స్టవ్ ఆఫ్ చేసుకోవాలి.ఇక ఇలా తయారు చేసుకున్న నీటిని వడకట్టి తీసుకోవాలి. ఈ నీటిని ఒక కప్పు మోతాదులో వారానికి 3 సార్లు తాగడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. ఇలా తిప్పతీగ, పసుపు కలిపిన నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇంకా ఇన్పెక్షన్ లు, జబ్బులు మన దరి చేరకుండా ఉంటాయి. మనం ఈ నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో ఇన్ ఫ్లామేషన్ తగ్గుతుంది.జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుంది. అజీర్తి, గ్యాస్ వంటి సమస్యలు ఈజీగా తగ్గుతాయి. పొట్ట ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఇంకా అంతేకాకుండా ఈ నీటిని తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. షుగర్ వ్యాధి గ్రస్తులు ఈ నీటిని తాగడం వల్ల ఖచ్చితంగా మంచి ఫలితం ఉంటుంది. ఇంకా అంతేకాకుండా తిప్పతీగ, పసుపు నీటిని తాగడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ సమస్యలు ఈజీగా దూరమవుతాయి. ఈ విధంగా తిప్పతీగ ఇంకా పసుపు నీటిని తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ నీటిని తాగే ముందు ఆయుర్వేద వైద్యున్ని సంప్రదించి తీసుకోవడం మంచిదని వారు సూచిస్తున్నారు.

# కళ్లను ఆరోగ్యంగా ఉంచే ఆహారాలివే..




మనం ఆరోగ్యంగా ఉండాలంటే.. హెల్దీ ఫుడ్ తినాలి. అలాగే కళ్ల ఆరోగ్యం కోసం కూడా మంచి ఆహారం తినాలి. ఇంద్రియానాం నయనం ప్రధానం అంటారు కదా. కళ్లు బాగుంటే.. జీవితం కూడా బాగుంటుంది. చూపు కోల్పోతే.. సర్వం కోల్పోయినట్లే. చిన్న చిన్న పొరపాట్ల వల్ల కళ్ల ఆరోగ్యాన్ని పోగొట్టుకుంటున్నారు. ఆ తర్వాత ఎంత బాధపడినా పోయిన కంటిచూపును తిరిగి పొందలేరు. అందుకే ముందే కంటి ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉండేలా మంచి ఆహారాన్ని తీసుకోవాలి. ప్రతిరోజూ ఒకేరకమైన ఆహారాన్నే కాకుండా.. అప్పుడప్పుడూ వేరువేరు ఆహారాన్ని తీసుకుంటూ ఉండాలి. కంటి చూపును మెరుగు పరచుకోవడంలో చాలా రకాల ఆహారాలున్నాయి. అవేంటో చూద్దాం. కంటి ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచడంలో పాలకూర బాగా పనిచేస్తుంది. ఇందులో ఐరన్, విటమిన్ ఎ, లుటిన్ కూడా ఉంటుంది. పాలకూర తినడం వల్ల కంటి సమస్యలు రాకుండా ఉండటంతో పాటు.. దృష్టి కూడా మెరుగ్గా ఉంటుంది.చిలకడ దుంపలు తీసుకోవడం వల్ల కూడా కంటి చూపు బాగుంటుంది. ఈ దుంపల్లో బీటా కెరోటిన్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కంటిచూపును మెరుగు పరచి.. వృద్ధాప్యంలో వచ్చే కంటి సమస్యల్ని తగ్గిస్తుంది. అలాగే నారింజలో విటమిన్ సి తో పాటు విటమిన్ ఏ కూడా మెండుగా ఉంటుంది. ఇది తినడం వల్ల కూడా కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. ఉసిరి కూడా కంటి ఆరోగ్యాన్ని కాపాడుతాయి. ఉసిరిలో ఉండే విటమిన్ ఏ కంటికి రక్షణగా నిలుస్తుంది. క్యారెట్లు కూడా కంటి ఆరోగ్యానికి మంచిది. వీటిలో లుటిన్, బీటా కెరోటిన్ లు ఎక్కువగా ఉంటాయి. వీటిని తినడం వల్ల కంటిచూపు మెరుగై.. ఎలాంటి సమస్యలు

# మధ్యాహ్న నిద్ర ఆరోగ్యానికి మంచిదేనా?



మధ్యాహ్న భోజనం తర్వాత కొంతసేపు నిద్రపోవడం కొంతమందికి అలవాటు. ఇక నేషనల్ స్లీప్ ఫౌండేషన్ చేసిన అధ్యయనం ప్రకారం, యునైటెడ్ స్టేట్స్‌లో దాదాపు 33 శాతం మంది యువకులు మధ్యాహ్నం తర్వాత క్రమం తప్పకుండా నిద్రపోతారు. ఈ మధ్యాహ్న నిద్ర మరింత శక్తిని ఇస్తుందని కనుగొనబడింది. నేప్స్ వల్ల కలిగే కొన్ని ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.మధ్యాహ్నం 1 నుంచి 4 గంటల మధ్య చాలా మందిలో కూడా నిద్రవాస్త కలుగుతుంది. ఈ సమయంలో మన శరీర ఉష్ణోగ్రత కొద్దిగా తగ్గుతుంది. అందువల్ల మనకు నీరసం, చురుకుదనం కూడా తగ్గుతుంది. కాబట్టి కొంచెం నిద్రపోవడం మనకు రిఫ్రెష్గా ఉండటానికి సహాయపడుతుంది. మధ్యాహ్నం నిద్ర చురుకుదనాన్ని మెరుగుపరచడానికి ఇంకా అభిజ్ఞా పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రోజంతా కూడా మరింత దృష్టి కేంద్రీకరించడంలో మీకు సహాయపడుతుంది. మధ్యాహ్నం న్యాప్స్ కార్టిసాల్ స్థాయిలను తగ్గించడంలో, ఆందోళనను తగ్గించడంలో బాగా సహాయపడుతుంది. దీనివల్ల మీలో ఉండే అనవసరమైన భయాందోళనలను ఈజీగా తగ్గించుకోవచ్చు. అలాగే నిద్ర మానసిక స్థితిని కూడా పెంచుతుంది. భావోద్వేగ శ్రేయస్సును మెరుగుపరుస్తుంది. ఇతరులతో మరింత సానుకూల దృక్పథం ఇంకా పరస్పర చర్యలకు దారితీస్తుంది. రోజంతా శారీరక, మానసిక పనిలో నిమగ్నమయ్యే వారు విశ్రాంతి కోసం మధ్యాహ్నం నిద్రపోవడం చాలా మంచిది. చాలా మంది ఒత్తిడిని మరిచిపోయి నిద్రపోతారు. కాబట్టి మధ్యాహ్నం నిద్ర హైబీపీని ఈజీగా నియంత్రిస్తుంది.ఒక చిన్న నిద్రతో తగినంత విశ్రాంతి కలుగుతుంది. ఈ నిద్ర రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. ఇంకా వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు మరింత నిరోధకతను కలిగిస్తుంది. ఇంకా రక్తపోటును తగ్గిస్తుంది. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. మొత్తం గుండె ఆరోగ్యాన్ని బాగా మెరుగుపరుస్తుంది. ఆకలి హార్మోన్లను నియంత్రించడంలో మరియు కోరికలను తగ్గించడంలో సహాయపడుతుంది.

# ఖర్జూరం తినడం ప్రయోజనమేనా..!



చలికాలంలో రోగనిరోధక శక్తిని బలంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. దీని వలన మీరు సీజనల్ వ్యాధుల నుండి రక్షించబడతారు. రోగనిరోధక శక్తిని పెంచడానికి మీరు మీ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. చలికాలంలో డ్రై ఫ్రూట్స్ తినడం మంచిది. దీన్ని తినడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. దాని వేడి స్వభావం కారణంగా ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. చలికాలంలో ఖర్జూరాలు చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. ఐరన్, కాల్షియం, మినరల్స్, ఫాస్ఫరస్, అమినో యాసిడ్స్ వంటి పోషకాలు ఇందులో లభిస్తాయి. చలికాలంలో ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం.చలికాలంలో ఖర్జూరం తింటే జలుబు, దగ్గు రాకుండా ఉంటాయి. నిజానికి చలికాలంలో జలుబు, దగ్గు రావడం సర్వసాధారణం అయితే రోజూ 2-3 ఖర్జూరాలను పాలలో కలిపి తీసుకుంటే జలుబు, దగ్గు నుంచి ఉపశమనం పొందవచ్చు. ఖర్జూరం తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయి సులభంగా పెరుగుతుంది. హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నవారు ఖర్జూరం తినమని వైద్యులు సూచిస్తున్నారు. ఖర్జూరాన్ని తీసుకోవడం వల్ల తక్షణ బలం లభిస్తుంది. కొంతమంది తరచుగా బలహీనత గురించి ఫిర్యాదు చేస్తారు. వారు ప్రతిరోజూ కనీసం 3-4 ఖర్జూరాలు తినాలి. ఖర్జూరం తీసుకోవడం వల్ల జీర్ణక్రియ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ప్రజలు తరచుగా మలబద్ధకం గురించి ఫిర్యాదు చేస్తారు. ఇందులో తగినంత మొత్తంలో పీచు లభిస్తుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేసి జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఎవరైనా బరువు పెరగకపోతే శీతాకాలంలో ప్రతిరోజూ ఖర్జూరం తినడం ప్రారంభించండి. ఇది మీ బరువు వేగంగా పెరిగేలా చేస్తుంది. మీకు ఎటువంటి సప్లిమెంట్ అవసరం లేదు.

# మధుమేహం వున్నవారు.. ఈ ఆకుకూరలు తీసుకుంటే?

మధుమేహం చాలా సాధారణ ఆరోగ్య సమస్యగా మారింది. డయాబెటిక్ పేషెంట్లు ప్రతి ఇంట్లో కనిపిస్తుంటారు. సాధారణ వైద్య పరీక్షలు, నడక వంటి తేలికపాటి వ్యాయామాలు, మందుల ద్వారా ఇవన్నీ నియంత్రణలో ఉంటాయి. కొన్ని ఆకుకూరలు తీసుకోవాలనుకుంటే మధుమేహ వ్యాధిగ్రస్థులు ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే ఆకుకూరల గురించి తెలుసుకుందాం. మెంతి ఆకులు: మెంతికూరలో యాంటీ డయాబెటిక్ లక్షణాలున్నాయి. ఇవి ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయి. శరీరం మరింత గ్లూకోజ్‌ను గ్రహించకుండా నిరోధిస్తుంది.కొన్ని అధ్యయనాలు రోజుకు పది గ్రాముల మెంతులు లేదా మెంతి ఆకులను తినడం వల్ల టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని తేల్చాయి. కరివేపాకు: కరివేపాకులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆకుల్లో ప్రత్యేకమైన పీచు పదార్థం ఉంటుంది. ఈ కారణంగా, కరివేపాకు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. జామ ఆకులు: మధుమేహ వ్యాధిగ్రస్తులకు జామ ఆకులు మేలు చేస్తాయి. ఇవి టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని బాగా తగ్గిస్తాయి. ఈ ఆకుల రసాన్ని తీసుకుని తాగడం వల్ల మన శరీరంలో ఇన్సులిన్ తగిన స్థాయిలో విడుదలవుతుంది. విటమిన్ సి మరియు పొటాషియం వంటి ఖనిజాలు జీర్ణవ్యవస్థ యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది గుండె జబ్బులను కూడా నివారిస్తుంది. తులసి ఆకులు: తులసి మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఔషధంలా పనిచేస్తుంది. ప్రీ-డయాబెటిక్ , డయాబెటిక్ రాష్ట్రాల్లో ఉన్నవారు దీన్ని రోజూ తీసుకోవడం వల్ల



రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గినట్లు వెల్లడైంది. దీని వల్ల అధిక కొలెస్ట్రాల్, హైపర్ టెన్షన్ తగ్గుతాయని తేలింది. డయాబెటిక్ లక్షణాలు ఉన్నవారు తమ రోజువారీ ఆహారంలో భాగంగా పైన పేర్కొన్న అన్ని ఆకులను తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందవచ్చు.

# వెజ్ ఖుస్కా పులావ్‌ను ఇలా చేయండి..

**రుచి అద్భుతంగా ఉంటుంది..!**



వెజ్ ఖుస్కా పులావ్.. ఈ పులావ్ చాలా రుచిగా ఉంటుంది. ఒక్కసారి రుచి చూస్తే మళ్లీ ఇదే కావాలంటారు. వీకెండ్స్ లో, స్పెషల్ డేస్ లో ఈ పులావ్ ను తయారు చేసి తీసుకోవచ్చు. ఈ పులావ్ ను తయారు చేయడం చాలా సులభం.వంటరాని వారు, మొదటిసారి చేసే వారు ఎవరైనా దీనిని సులభంగా తయారు చేసుకోవచ్చు. ఎంతో రుచిగా, కమ్మటి వాసనతో ఉండే ఈ వెజ్ ఖుస్కా పులావ్ ను ఎలా తయారు చేసుకోవాలి.. తయారీకి కావల్సిన పదార్థాలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.


**వెజ్ ఖుస్కా పులావ్ తయారీకి కావల్సిన పదార్థాలు..**

నెయ్యి –3 టేబుల్ స్పూన్స్, దాల్చిన చెక్క – ఒక ఇంచు ముక్క, లవంగాలు –4, యాలకులు – 4, అనాస పువ్వు –1, జాజికాయ – పావు ఇంచు కంటే కొద్దిగా తక్కువ, జీలకర్ర –ఒక టీ స్పూన్, బిర్యానీ ఆకు – 1, సోంపు గింజలు – ఒక టీ స్పూన్, తరిగిన పచ్చిమిర్చి –3, తరిగిన ఉల్లిపాయ – 1, అల్లం వెల్లుల్లి పేస్ట్ –ఒక టీ స్పూన్, పసుపు – పావు టీ స్పూన్, కారం –ఒక టీస్పూన్, తరిగిన టమాటాలు – 2, గరం మసాలా – అర టీ స్పూన్, ఉప్పు –తగినంత, పెరుగు – అర కప్పు, తరిగిన కొత్తిమీర– అర కట్ట, తరిగిన పుదీనా –ఒకచిన్న కట్ట, గంట పాటు నానబెట్టిన బాస్మతీ బియ్యం – ఒక కప్పు, నీళ్లు – ఒక కప్పు.

**వెజ్ ఖుస్కా పులావ్ తయారీ విధానం..**

ముందుగా కుక్కర్ లో నెయ్యి వేసి వేడి చేయాలి. తరువాత మసాలా దినుసులు, జీలకర్ర, సోంపు గింజలు వేసి వేయించాలి. తరువాత పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి. ఉల్లిపాయ ముక్కలు వేగిన తరువాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి వేయించాలి. తరువాత పసుపు, కారం వేసి కలపాలి. తరువాత టమాట ముక్కలు వేసి మెత్తగా అయ్యే వరకు వేయించాలి. టమాట ముక్కలు మెత్తబడిన తరువాత గరం మసాలా, ఉప్పు వేసి కలపాలి. తరువాత పెరుగు వేసి కలపాలి. దీనిని నూనె పైకి తేలే వరకు వేయించిన తరువాత కొత్తిమీర, పుదీనా వేసి కలాలి. తరువాత బియ్యం వేసి రెండు నిమిషాల పాటు పెద్ద మంటపై కలుపుతూ వేయించాలి. తరువాత నీళ్లు పోసి కలపాలి. తరువాత కుక్కర్ మూత పెట్టి పెద్ద మంటపై ఒక విజిల్ వచ్చే వరకు ఉడికించి స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. దీనిని 20 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తరువాత అంతా కలుపుకుని సర్వ్ చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఎంతో రుచిగా ఉండే వెజ్ ఖుస్కా పులావ్ తయారవుతుంది. దీనిని నేరుగా తిన్నా కూడా చాలా రుచిగా ఉంటుంది. ఈ విధంగా తయారు చేసిన వెజ్ ఖుస్కా పులావ్ ను అందరూ ఎంతో ఇష్టంగా తింటారు.

# తెల్లజుట్టును సహజంగా నల్లగా మార్చే ఆయిల్..



పూర్వం నిర్దిష్ట వయస్సు తర్వాత మాత్రమే జుట్టు పలచబడేది. ఇప్పుడు వయస్సుతో సంబంధం లేకుండా చిన్నప్పటి నుంచే బట్టతల, జుట్టు రాలడం, నెరిసిపోవడం వంటి అనేక సమస్యలు తలెత్తుతున్నాయి.జుట్టు కుదుళ్లకు నూనె రాసుకోకపోతే చిన్నతనంలోనే జుట్టు నెరుస్తుందని పెద్దలు చెబుతుంటారు. నిజానికి జుట్టు రాలడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఎక్కువ రసాయన గాఢత కలిగిన ఉత్పత్తులు వినియోగించినా చిన్నతనంలోనే జుట్టు నెరుస్తుంది. అలాగే కాలేయం, కడుపు సంబంధిత సమస్యలు ఉన్న వారికి కూడా జుట్టు నెరుస్తుంది. చలికాలంలో చాలా మంది చుండ్రు సమస్యతో బాధపడుతుంటారు. తల నిండుగా చుండ్రు రావడం వల్ల తల దురద పెడుతుంది. జుట్టు కూడా ఎక్కువగా రాలిపోతుంది. ఈ సమస్యలన్నింటినీ సహజ పద్ధతుల్లో పరిష్కరించవచ్చంటున్నారు నిపుణులు. వీటిని పాటించడం ద్వారా కేవలం 7 రోజుల్లోనే తెల్ల జుట్టు రంగు నల్లగా మారుతుంది. చలికాలంలో ఉసిరికాయలు ఎక్కువగా లభిస్తాయి. వీటిల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఉసిరి జుట్టు రంగును పునరుద్ధరించడానికి కూడా సహాయపడుతుంది. ఉసిరిని చిన్న ముక్కలుగా కోసుకుని మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. దానిలో కొన్ని కరివేపాకులు వేసుకోవాలి. ఆ తర్వాత ఒక చెంచా పొడి టీ ఆకులు, ఒక చెంచా మెంతులు వేయాలి. ఈ పదార్థాలన్నీ నీరు కలపకుండా పొడి పేస్ట్‌లా తయారు చేసుకుని పక్కన పెట్టుకోవాలి. జుట్టు నల్లగా ఉంచడంలో మస్టర్డ్ ఆయిల్ చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది. అందుకే ఇంతకు ముందు రోజుల్లో చాలా మందికి నల్లటి జుట్టు ఉండేది. గ్యాస్ మీద పాన్ ఉంచి, అందులో కొద్దిగా ఆవాల నూనె వేసి వేడి చేసుకోవాలి. ఆ తర్వాత దానిలో ముందుగా తయారు చేసుకున్న మిశ్రమం నూనెలో వేసుకుని కలుపుకోవాలి. ఈ నూనె చుండ్రు సమస్యల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. మిశ్రమం నూనెను విడుదల చేయడం ప్రారంభించినప్పుడు, ఒక చెంచా పసుపు వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు దీనిని దించుకుని చల్లారనివ్వాలి. ఒక పలుచని గుడ్డలో వడకట్టుకోవాలి. ఈ నూనె జుట్టు రంగును మారుస్తుంది. అందులో రెండు చెంచాల కొబ్బరి నూనె కలపాలి. షాంపూ చేయడానికి రెండు గంటల ముందు ఈ నూనెను రాసుకోవాలి. ఈ నూనెను ఆరు నెలల పాటు రాస్తే ఫలితం ఉంటుంది. అకాల జుట్టు రాలిపోయే సమస్య ఉండదు.

# శీతాకాలంలో చల్లని నీళ్లతో స్నానం చేస్తున్నారా?

చలికాలం వచ్చిందంటే చాలా మంది తలస్నానం చేయడానికి ఇష్టపడరు. కొందరు ఏడాది పొడవునా చల్లటి నీళ్లతో స్నానం చేస్తుంటారు. కానీ చలికాలం వచ్చిందంటే కాస్త గోరువెచ్చని నీళ్లతో స్నానం చేయడం బెటర్ అంటున్నారు నిపుణులు.కాస్త చిన్న వయసు వారు 15 డిగ్రీల సెల్సియస్ వద్ద కూడా చాలా మంది చల్లటి నీటితో స్నానం చేయవచ్చు. కానీ వృద్ధాప్యం సమీపించేవారు చలికాలంలో చల్లటి స్నానం చేయడం హానికరం. చలికాలంలో తలపై చల్లటి నీరు పోసుకోవడం వల్ల బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఎక్కువని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. చలికాలంలో చల్లని నీళ్ల స్నానం బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదాన్ని మరింత పెంచుతుందట. తలపై చల్లటి నీరు పోసుకోవడం వల్ల రక్తనాళాలు కుంచించుకుపోయి రక్తపోటు ఒక్కసారిగా పెరుగుతుంది. అలాగే మెదడులోని ఉష్ణోగ్రతను నియంత్రించే అడ్రినలిన్ హార్మోన్ వేగంగా విడుదలవుతుంది. ఇలాంటి పరిస్థితిలో బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వయసు పెరిగే కొద్దీ మెదడు కణాలు కూడా బలహీనపడతాయి. అటువంటి పరిస్థితిలో రక్తపోటు పెరిగితే ధమనులలో రక్తం గడ్డకట్టడం, మెదడు సిర పగిలి రక్తస్రావం అవడం జరుగుతుంది. ఇలా జరిగితే ఒక్కోసారి మరణం కూడా సంభవిస్తుంది. అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, మధుమేహం, ఊబకాయం వంటి సమస్యలతో బాధపడేవారికి ఈ సీజన్‌లో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశం ఉంది. మీ వయసు 60కి దగ్గరగా ఉంటే ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదాన్ని నివారించడానికి, చల్లని నీళ్లకు




బదులుగా గోరువెచ్చని నీళ్లలో స్నానం చేయాలి. తొలుత పాదాలను తడి చేసుకుని, ఆ తర్వాత నీళ్ళు శరీరంపై పోసుకోవాలి. శీతాకాలంలో బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదాన్ని నివారించడానికి క్రమం తప్పకుండా యోగా చేయాలి. ఎక్కువ సీజనల్ పండ్లు, కూరగాయలు తినాలి. ప్రాసెస్ చేసిన అధిక కొవ్వు పదార్థాలను తినడం నివారించాలి. శరీరం వెచ్చగా ఉండటానికి ఉన్ని దుస్తులను ధరించాలి.

# హిందూమతంలో కాకి చాలా ప్రత్యేకం.. ?



హిందూ మతంలో గ్రహాలకు ప్రత్యేక స్థానం ఉంది. నవ గ్రహాల్లో సూర్యుడి తనయుడు శనీశ్వరుడిని న్యాయ దేవుడు అని పిలుస్తారు. శనీశ్వరుడు శివునికి గొప్ప భక్తుడు. కర్మ ప్రదాత అయిన శనీశ్వరుడు వ్యక్తికి చేసే పనులకు తగిన ఫలితాలను ఇవ్వడమే కాదు.. మంచి పనులను చేసే వ్యక్తిపై తన ఆశీర్వాదాలను ఇస్తాడు. చెడు కర్మలు చేస్తే తగిన విధంగా శిక్షలను ఇస్తాడు. శనీశ్వరుడు సాధారణంగా చేతిలో కత్తి, విల్లుని ధరించి దర్శనమిస్తాడు. ఇవి శిక్షలకు, న్యాయాలను ఇచ్చే సామర్థ్యానికి సూచనగా భావిస్తారు. అయితే శనీశ్వరుడు కాకిపై స్వారీ చేస్తూ కనిపిస్తాడు. అయితే శనిదేవుడికి ఒకటి కాదు 9 వాహనాలు ఉన్నాయి. ప్రతి వాహనానికి ఒక విశిష్టత ఉంది. పురాణాల ప్రకారం శనీశ్వరుడి వాహనం అయిన కాకి ఆధ్యాత్మిక జీవుల్లో ఒకటి. ఇది ప్రమాదాన్ని సులభంగా పసిగట్టడమే కాకుండా.. తాను ఎక్కడ నివసించినా ఆ పరిసరాలు అందంగా ఉండేలా చూస్తుంది. ఆనందాన్ని ఇస్తుంది. శనీశ్వరుడి అనుగ్రహం వల్ల కాకులు ఎప్పుడూ అనారోగ్యం బారిన పడవని కూడా నమ్మకం.

కాకి శనీశ్వరుడు వాహనం ఎలా అయింది?

హిందూ పురాణాల ప్రకారం సూర్యుడి భార్య సంధ్య . సూర్యుడి వేడిని తట్టుకోలేక తన నీడను సృష్టించి ఛాయ అనే పేరుతో సూర్యుడి సేవకు వినియోగించి తపస్సు చేయడానికి వెళ్ళింది. సంధ్య తన ఇద్దరు పిల్లలైన యమ, యమునా దేవిని ఛాయకు అప్పగించింది. సంధ్య తపస్సు ముగిసే సమయానికి ఛాయ .. సూర్యుడులకు శనీశ్వరుడు జన్మించాడు. ఈ విషయం సంధ్యకు తెలియగానే ఆమె చాలా కోపం వచ్చింది. సూర్య దేవుడుకి అసలు విషయం తెలిసి ఛాయను, శనీశ్వరుడిని విడిచిపెట్టాడు. సంధ్య , సూర్యుడుల ప్రవర్తనకు విచారంతో.. ఛాయ శనీశ్వరుడుతో కలిసి అడవికి వెళ్ళింది. ఛాయ.. శనీశ్వరుడు అడవిలో నివసిస్తున్నారని తెలుసుకున్న సూర్యుడు, వారిద్దరినీ చంపడానికి అడవికి నిప్పంటించాడు. ఆ తర్వాత ఛాయ నీడగా మారి మంటల నుండి తప్పించుకుంది. అయితే శనీశ్వరుడు మంటల్లో చిక్కుకున్నాడు. అంతేకాదు శనీశ్వరుడుతో కలిసి అడవుల్లో నివసిస్తున్న వారు మరణించారు. ఈ సమయంలో ఒక కాకి ఆ మంటల నుండి శనీశ్వరుడిని బయటకు తీసింది. అప్పటి నుంచి కాకి శనీశ్వరుడికి ఇష్టమైనదిగా మారింది. ఆ తర్వాత కాకిని తన వాహనంగా చేసుకున్నాడు. ఒకరోజు కాకి శనిదేవునితో కలిసి కాకిలోకం చేరుకుంది. కాకి తల్లి శనీశ్వరుడిని తన కొడుకు అని సంబోధించి ప్రేమ, ఆప్యాయతలను పంచింది. కాకి తన తల్లిని శనీశ్వరుడు కూడా తమ ఉంచుకుందామని కోరతాడు. దీంతో శనీశ్వరుడు తన ఉంచుకుని ప్రేమగా చూసుకుంటుంది. అనంతరం శనిదేవుడు కాకిని తన వాహనంగా చేసుకున్నాడు.

# శ్రీమహావిష్ణువుకే వరమిచ్చిన మధుకైటభుల పురాణగాథ



ముక్కోటి ఏకాదశి ఇవాళే. ఏటా మార్గశిర మాసం శుక్లపక్షంలో ఇది వస్తుంది. యోగనిద్ర నుంచి మేల్కొన్న శ్రీమహావిష్ణువును ప్రాతః కాల సమయంలో ముక్కోటి దేవతలు వైకుంఠానికి చేరుకొని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకునే పుణ్య సమయం కాబట్టి దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చింది. సంవత్సరంలో వచ్చే 24 ఏకాదశుల్లోనూ ముక్కోటి ఏకాదశి అత్యంత పవిత్రమైనది. అన్ని ఏకాదశులను పాటించడం కుదరని వారు, కనీసం ఈ రోజైనా ఆచరించాలి. ఎందుకంటే ఇవాళ ఏకాదశి వ్రతాన్ని పాటిస్తే మోక్షం లభిస్తుందని నమ్ముతారు. భక్తులకు మోక్షాన్ని ఇచ్చే ఏకాదశి కాబట్టి ఈ రోజును మోక్షదా ఏకాదశి అని కూడా పిలుస్తారు. శ్రీప్రశ్న సంహిత అనే గ్రంథంలో ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి నియమాలు ఉన్నాయి. ఆ నియమాల ప్రకారం స్వామిని దర్శించుకోవడం ద్వారా మోక్షప్రాప్తి లభిస్తుందని పండితులు చెబుతారు. ఇవాళ విష్ణు ఆలయాల్లో, వైకుంఠధామంలో ఉన్న శ్రీమన్నారాయణుడిని ఉత్తర ద్వారం నుంచి వెళ్లి భక్తులు దర్శించుకుంటారు. ఇవాళ శ్రీమహావిష్ణువు చిత్రపటానికి తులసీదళాలు, జాజిపూలు, పారిజాతాలు, మందారం వంటి పూలతో అలంకరించి ప్రాతఃకాలమే పూజ చేసుకోవాలి. పూజలు ధూప, దీపాలను సమర్పించి ఆవుపాలతో చేసిన పాయసాన్ని నైవేద్యంగా పెట్టాలి. అరటి పండ్లు నైవేద్యం పెట్టినా సరిపోతుంది. స్వామికి పచ్చ కర్పూరం వెలిగించి హారతి ఇవ్వాలి. ఈ రోజంతా ఉపవాస దీక్షను ఆచరించాలి. శరీరం సహకరించని వారు పాలు, పండ్లు తీసుకుని ఉండవచ్చు. కానీ అన్నం మాత్రం తినకూడదు. ఇంట్లో విష్ణు సహస్రనామ పారాయణం, భగవద్గీత పారాయణం ఈరోజు చేస్తే చాలా విశేషమైన ఫలితం వస్తుంది. ఇక ఇది వీలుపడని వారు గోవింద నామాలు చదువుకున్నా ఫలితం ఉంటుంది.పురాణాల ప్రకారం.. మధుకైటభులు అనే ఇద్దరు రాక్షసులతో శ్రీ మహావిష్ణువు యుద్ధం చేస్తారు. కానీ గెలవలేని పరిస్థితి వస్తుంది. అప్పుడు మీకు ఏం వరం కావాలో కోరుకోమని స్వామి వారిని కోరుతారు. వారు గర్వంతో.. మాకు నువ్వు వరం ఇచ్చేదేంటి.. మేమే నీకు ఇస్తాం, కోరుకో అంటారు. దాంతో స్వామి వారిద్దరినీ తన చేతిలో చనిపోవాల్సిందిగా వరం కోరతారు. అందుకు ఆ రాక్షసులు ఒప్పుకొని చనిపోతారు. అలా మాట నిలబెట్టుకున్నందుకు వారిని స్వామి.. ఉత్తర ద్వారం ద్వారా వైకుంఠధామంలోకి పంపిస్తారు. అలా లోపలికి వెళ్లిన వారు మంచివారిగా మారిపోతారు. దాంతో తమకు కలిగిన భాగ్యాన్ని అందరికీ కల్పించాలని ఆ రాక్షసులు కోరతారు. అందుకు స్వామి ఒప్పుకుంటారు.

# ఈ వస్తువులను రహస్యంగా దానం చేస్తే చాలు అంతులేని సంపద మీ సొంతం?

మామూలుగా దానధర్మాలు చేయడం వల్ల ఎన్నో రకాల ఫలితాలు లభిస్తాయని పండితులు చెబుతూ ఉంటారు. మనకు ఉన్నంతలోనే వస్త్రదానం, అన్నదానం, డబ్బు దానం లాంటివి చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని చెబుతూ ఉంటారు.అందుకే ఆలయాల దగ్గర గుడి నుంచి బయటికి వచ్చేటప్పుడు బిక్షాటన చేసే వాళ్లకు డబ్బులను ఇస్తూ ఉంటారు. కేవలం ఆలయాల దగ్గర మాత్రమే కాకుండా రోడ్డుపై ఎక్కడైనా బిక్షాటన చేసే వాళ్ళు అలాగే పేద ప్రజలకు దానధర్మాలు చేయడం చాలా మంచిది. మనం ఏ ధర్మం చేసినా ఫలితం మనకే కాదు మన తర్వాతి తరానికి కూడా దక్కుతుందని పెద్దలు చెబుతారు. అయితే, హైందవ ధర్మంలో సాధారణ దానాల కంటే రహస్యంగా చేసే గుప్త దానాలకే ఎక్కువ ప్రాధాన్యం ఉంది. మనం దానం చేసే విషయం దానం చేస్తున్న విషయం ఎవరికీ చెప్పకుండా రహస్యంగా దానం చేయడం వల్ల మరిన్ని మంచి ఫలితాలు కనిపిస్తాయని చెబుతున్నారు. కొందరు దానం చేసి పదిమందికి చెప్పుకుంటూ చాలా గొప్పగా గర్వంగా ఫీల్ అవుతూ ఉంటారు. అలా చేయడం వల్ల దానం చేసిన ఫలితం కూడా దక్కదు. కానీ రహస్యంగా దానం చేయడం వల్ల దురదృష్టం కూడా అదృష్టంలా మారి లక్ష్మీ అనుగ్రహం తప్పక కలుగుతుంది. మరి అలా ఎటువంటి వస్తువులను రహస్యంగా దానం చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం..

వేసవికాలంలో పండ్లను రహస్యంగా దానం చేయడం వల్ల మంచి జరుగుతుంది. అయితే కట్ చేసిన పండ్లను కాకుండా ఫ్రెష్ గా దొరికే పండ్లను తీసుకొని పేదలకు బిక్షాటన చేసే వాళ్లకు దానం చేయడం మంచిది. సంతానం కావాలనుకునే వారు వేసవిలో రహస్యంగా పండ్లను దానం చేయాలి. అదేవిధంగా వేసవికాలంలో మంచినీటిని దానం చేయడం వల్ల దాహం తీర్చినట్లు అవుతుంది. దాంతో భగవంతుడి అనుగ్రహం తప్పకుండా కలుగుతుంది. భగవంతుడు సంతోషించి మీపై కరుణ కటాక్షాలు చూపుతాడు. వేసవి కాలంలో మట్టి కుండ లేదా శీతల పానీయం దానం చేయాలి. ఇది చాలా పుణ్యాన్ని ఇస్తుంది. మన సంస్కృతిలో బెల్లం దానం చేయడానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. రహస్యంగా బెల్లం దానం చేయడం వల్ల జాతకంలో సూర్యుని స్థానం బలపడుతుంది. ఎండాకాలంలో శనగలు తినడం మంచిది. అటువంటి పరిస్థితిలో, వేసవి కాలంలో శనగలను రహస్యంగా దానం చేస్తే రెట్టింపు ఫలితం దక్కుతుంది. దీనితో పాటు, ఒక వ్యక్తి జాతకంలో బృహస్పతి స్థానం బలహీనంగా ఉంటే, అతను శనగలను రహస్యంగా దానమివ్వాలి. అటువంటి పరిస్థితిలో, పెరుగును రహస్యంగా దానం చేయడం కూడా ఈ సీజన్‌లో శుభప్రదంగా పరిగణిస్తారు. తియ్యటి పెరుగు రహస్యంగా దానం చేయడం ద్వారా జాతకంలో శుక్ర గ్రహం స్థానాన్ని బలోపేతం చేస్తుంది.



## వరలక్ష్మి శరత్ కుమార్.. రెమ్యునరేషన్ గట్టిగానే..

వరలక్ష్మి శరత్ కుమార్ పేరు ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తోంది. దానికి కారణం ఆమె చేస్తోన్న సినిమాలలో చాలా వరకు సక్సెస్ అవుతూ ఉండటమే. హీరోయిన్ గా కెరియర్ స్టార్ట్ చేసిన వరలక్ష్మి తరువాత రూట్ మార్చి క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా సత్తా చాటే ప్రయత్నం చేసింది. హీరోయిన్ గా క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా వరుసగా తమిళ్, మలయాళీ, కన్నడ భాషలలో సినిమాలు చేస్తూ వచ్చింది. పందెం కోడి 2 సినిమాతో వరలక్ష్మి విలన్ గా ట్రై చేసి సక్సెస్ అందుకుంది. తరువాత విజయ్ సర్కార్ మూవీలో పవర్ ఫుల్ లేడీ విలన్ గా నటించి మంచి ఇమేజ్ సొంతం చేసుకుంది. తెనాలి రామకృష్ణన్ సినిమాతో టాలీవుడ్ లోకి వరలక్ష్మి శరత్ కుమార్ అడుగుపెట్టింది. ఈ సినిమా సక్సెస్ అందుకోలేదు. అయితే రవితేజ క్రాక్ తో సూపర్ హిట్ సొంతం చేసుకుంది. 2021 సంక్రాంతికి ఆ సినిమా రిలీజ్ అయ్యి బ్లాక్ బస్టర్ అయ్యింది. తరువాత 2022 సంక్రాంతికి రిలీజ్ అయిన వీరసింహారెడ్డి సినిమాలో వరలక్ష్మి శరత్ కుమార్ నటించింది. ఈ మూవీ కూడా సూపర్ హిట్ అయ్యింది. దీని తర్వాత ఆమెకి తెలుగులో ఛాన్స్ లు పెరిగాయి. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా వచ్చిన హనుమాన్ సినిమాతో మరో బ్లాక్ బస్టర్ హిట్ ఖాతాలో వేసుకుంది. ఇందులో మంచి ప్రాధాన్యత ఉన్న పాత్రని ఆమె సొంతం చేసుకుంది. ఇలా సంక్రాంతి బరిలో ఆమె మూడుసార్లు వస్తే మూడు హిట్ అయ్యాయి. దీంతో వరలక్ష్మి సంక్రాంతి స్టార్ అయిపోయింది. మరోవైపు ఆమె ఇప్పటి వరకు 50 లక్షల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటుంది. హనుమాన్ సక్సెస్ తో కోటి రూపాయిలు డిమాండ్ చేసే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. టాలీవుడ్ లో పవర్ ఫుల్ లేడీ క్యారెక్టర్స్ చేసే వారు తక్కువ అయిన నేపధ్యంలో వరలక్ష్మికి మరిన్ని అవకాశాలు పెరగడం ఖాయం అనే మాట వినిపిస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో శబరి అనే మూవీ రిలీజ్ కి సిద్ధంగా ఉంది. తాజాగా కూర్మ నాయకి అనే మూవీని అఫీషియల్ గా ఎనౌన్స్ చేశారు.



## వైట్ అండ్ వైట్‌లో ఇచ్చి పడేసిందిగా

కవులు కాని వారు కూడా కాళిదాసులైపోతారు ఈ అందాన్ని చూస్తే. బికినీలు స్విమ్ సూట్లు వేస్తేనే హాట్ గా ఉన్నట్టా..? అప్పుడప్పుడు తెల్ల చొక్కాల్లో కూడా అంతే వేడి పెంచేయొచ్చు అని నిరూపిస్తోంది జాన్వీ కపూర్. ఈ స్టార్ డాటర్ అందం హొయలు మతులు చెడగొడుతున్నాయ్.

కెరీర్ ఆరంభం చిట్టి పొట్టి నిక్కర్లతో మతులు చెడగొట్టిన జాన్వీ కపూర్ తనకంటూ భారీ ఫాలోయింగ్ వచ్చాక మాత్రం నెమ్మదిగా ఫ్యాషన్ సెన్స్ పరంగా పరిణతితో వ్యవహరిస్తోంది. డీసెంట్ గా కనిపిస్తూనే, మాస్ ని టచ్ చేయడమెలానో చేసి చూపిస్తోంది. తాజాగా వైట్ అండ్ వైట్ లుక్ లో జాన్వీ కపూర్ కుర్రాళ్ల గుండెల్లో మంటలు పెట్టింది. సింపుల్ గా వైట్ డిజైనర్ షర్ట్ ధరించి కాంబినేషన్ బ్లాక్ జీన్స్ తో మెరిసిపోయింది ఈ బ్యూటీ. ఫ్రీస్టయిల్ లో తనలోని ఫ్యాషనిస్టా కంటెంట్ ని జాన్వీ ఎలివేట్ చేసిన తీరు ఆశ్చర్యపరిచింది. ఆ అందమైన నేరేడు కళ్లను చక్రాల్లా తిప్పుతూ హార్ట్ బీట్ ని లయ తప్పేలా చేసింది ఈ అమ్మడు. మొత్తానికి దేవర చిత్రంతో తెలుగు యువత గుండెల్ని ముక్క చెక్కలు చేయడమెలాగో ప్రాక్టికల్ గా చూపిస్తుందనే భావించాలి. ప్రస్తుతం ఈ హాట్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది.



## ఆకుపచ్చ కోకలో విశ్వక్ బ్యూటీ..

తెలుగు తెరపై పొడగరి హారోయిన్లలో నివేదా పేతురాజ్ ఒకరు. మంచి హైట్.. అందుకు తగ్గ పర్సనాలిటీతో పడగొట్టేస్తుంది. హైట్ వల్ల ఈ బ్యూటీ ఇటు మోడ్రన్ డ్రెస్ లో ఎంత అందంగా ఉంటుందో అటు చీరకట్టులోనూ అంతే అట్రాక్టివ్ గా ఉంటుంది. సాధారణంగా మీడియం హైటున్న హీరోయిన్లకు మాత్రమే ఎక్కువగా అవకాశాలు వస్తాయి. అంతకుమించి ఉంటే పొడగరి కథానాయకులతోనే జట్టు కట్టాలి. అందువల్లనే కాస్త హైటున్న హీరోయిన్లకు అవకాశాలు తక్కువగానే వస్తుంటాయి. అలా తనకు వచ్చిన అవకాశాలను నివేదా పేతురాజ్ సద్వినియోగం చేసుకుంటూ వెళుతోంది. ఇటీవల విశ్వక్ సేన్ దాస్ కా ధమ్కీ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన నివేదా, తన గ్లామర్‌తో పాటు పర్ఫార్మెన్స్‌తో ఆడియెన్స్‌ను ఇంప్రెస్ చేసింది. మరోవైపు, సోషల్ మీడియాలో వరుస ఫొటో షూట్స్ తో సందడి చేస్తుంటుంది అమ్మడు. మోడ్రన్ ఔట్ ఫిట్స్ తోపాటు చీరల్లో అందాలు ఆరబోస్తుంటుంది. తన లుక్స్ తో కుర్రకారు మతులు పోగుడుతోంది. తాజాగా సంక్రాంతి స్పెషల్ ఫొటోలను షేర్ చేసింది. ప్యారెట్ గ్రీన్ కలర్ శారీ, పింక్ బ్లౌజ్ తో దిగిన పిక్స్ ను పంచుకుంది. తన ఫ్యాన్స్ కు సంక్రాంతి విషెస్ చెప్పింది. ఈ సింపుల్ చీరలో నివేదా చాలా అందంగా ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మిసెస్ బ్యూటీ అంటూ ఆమె ఫొటోలను రీషేర్ చేస్తున్నారు. లైకుల వర్షం కురిపిస్తున్నారు. హ్యాపీ పొంగల్ నివేద బేబీ అంటూ కామెంట్స్ బాక్స్ ను ఫిల్ చేసేస్తున్నారు. ఆకు పచ్చకోక అదిరిపోయిందని చెబుతున్నారు.

శ్రీ విష్ణు మెంటల్ మదిలో సినిమాతో తెలుగు వాళ్లకు హీరోయిన్‌గా పరిచయమైంది నివేద. ఈ మూవీ తర్వాత బ్రోచెవారెవరురా, చిత్రలహరి, అల వైకుంఠపురములో సినిమాల్లో తళుక్కుమంది. రెడ్ మూవీలో పోలీస్ గా, విరాటపర్వంలో కీలక పాత్రతో అలరించిన గ్లామర్ బ్యూటీ.. విశ్వక్ సేన్‌తో పాగల్, దాస్ కా ధమ్కీ సినిమాలతో ఆకట్టుకుంది. అలాగే బ్లడీ మేరీ, బూ చిత్రాలతో ఓటీటీల్లో కూడా ఎంట్రీ ఇచ్చింది.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com